ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 29, జనవరి 2025 | 16 పేజీలు



14వ పేజీలో...

## రాష్ట్రంలో ఉన్న॥ నర్సరీలపై విచారణకు ఆదేశం

రేగళ్లపాడు కల్తీ మొక్కలు ప్రూనింగు సరికాదు

పామాయిల్ మొక్కలు కల్లోల బాధ్యులను వదిలేది లేదు

"ప్రభాతవార్తతో" ఆయిల్ పేడ్ ఎండి యాస్మిన్ భాష

సత్తుపల్లి, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న॥ పామాయిల్ నర్సరీలను విచారణ చేయవలసిందిగా అధికారులను నియమించి అ యా నర్సరీలలో మొక్కలు నివేదికలను ఈ నెల ఆఖరి కల్లా అందించాలని ఆదేశించడం జరిగిందని ఆయి ల్ పెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో కల్తీ పామాయిల్ మొక్కల కల్లోలం విషయం ఎండి దృష్టికి తీసుకెళ్లగా పై విధంగా అన్నారు.

## స్థానిక ఎన్నికలకు.. రంగం సిద్ధం

మూడు రోజుల్లో మోగనున్న ఎన్నికల నగారా..?

మూడు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్..?

ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించినట్లు సమాచారం

స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి ఆదేశం




2వ పేజీలో...

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త
స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మూడు రోజుల్లో ఎన్నికల నగారా మోగనున్నట్లు సమాచారం. ఈ మేరకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఓ మంత్రి తమ కార్యకర్తలకు సూచించినట్లు తెలిసింది. సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. రానున్న మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో అవస్థలు ఎదుర్కొన్న ప్రజలకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇబ్బందులు తొలగనున్నాయి. 2024 జనవరి 31న గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 2 నుండి ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామపంచాయతీలు వచ్చాయి.

సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారులు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నిధులు రాక నానా అవస్థలు పడ్డారు. తాజా మాజీ సర్పంచులు కూడా నేటికీ బిల్లులు రాక ఎదురుచూస్తూనే ఉన్నారు. అప్పులు తెచ్చి పనులు చేయగా బిల్లులు రాకపోవడంతో వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు చెల్లించాలని ఆందోళనలు కూడా చేపట్టిన సంగతి



9వ పేజీలో...

## మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం, జనవరి 28, ప్రభాత వార్త
మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

## మున్సిపల్ కార్యకలాపాలు.. ప్రారంభం

అశ్వారావుపేట ఇంచార్జి కమిషనర్‌గా సుజాత

డిప్యుటేషన్లపై పలువురు ఉద్యోగులు

గ్రామ పంచాయతీ నేమ్‌బోర్డు తొలగింపు

వాటర్‌బాడీల సమీపంలో అనుమతులు నిలిపివేత

అశ్వారావుపేట-ప్రభాతవార్త
దశాబ్దాల కాలం తర్వాత అశ్వారావుపేట పరిసర పలు పంచాయతీలు.,మున్సిపాలిటీ పాలన కిందకు వచ్చాయి. పాల్వంచ కమీషనర్ కె.సుజాత కి పూర్తికాల బాధ్యతలను ప్రభుత్వం అప్పగించడంతో ఆమె మంగళవారం ఇక్కడి కార్యాలయంలో చార్జి తీసుకున్నారు. ఈ తంతు తర్వాత గుర్రాలచెర్వు, పేరాయగూడెం, అశ్వారావుపేట గ్రామ పంచాయతీలు లాంఛనంగా అప్‌గ్రేడ్ అయ్యాయి. మేజర్‌గ్రామ పంచాయతీ అనే నేమ్‌బోర్డుని కూడా తొలగించి "మున్సిపాలిటీ" అన్నారు. వరంగల్ ఆర్‌డిఎం షాహిద్‌మసూద్‌ని



బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ సుజాత

2వ పేజీలో...



6వ పేజీలో...

## బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, జనవరి 28 - ప్రభాతవార్త:
జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ముఖ్యంగా ఇటీవల వరంగల్, బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

తెలిసిందే. నేటికీ ఇంకా బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు మూడు రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో, రాష్ట్ర మంత్రుల్లో చర్చ జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వము కుల గణన కార్యక్రమం కూడా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావలసి ఉంది. ఓటర్ల జాబితాలను విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచారు. పత్రాలను కూడా ముద్రించారు. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. ఏర్పాట్లు సైతం పూర్తి చేసుకుంది. ఇది ఇలా ఉండగా 6 గ్యారంటీలను కూడా అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఇక స్థానిక సమరానికి సిద్ధమయ్యేందుకు నోటిఫికేషన్ జారీకి సిద్ధమైంది. ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అంతకుముందు మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి పథకాన్ని అమలు చేసింది. ప్రస్తుతం రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించింది. మొదట విడతగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను అమలు చేస్తున్నారు. మిగిలిన గ్రామాలను కూడా ఎంపిక చేసి పథకాలను అర్హులకు అందించనున్నారు. పథకాల అమలు ప్రారంభించాకే ఎన్నికలకు వెళ్లాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతుంది. అందులో భాగంగానే నోటిఫికేషన్ కూడా మూడు రోజుల్లో రానుంది. ఇప్పటికే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు అధికార పార్టీ శ్రీకారం చుట్టింది. ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరుగుతూనే ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ నోటిఫికేషన్ రాగానే ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయి.

# మున్సిపల్ కార్యకలాపాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

స్పెషలాఫీసర్‌గా నియమించారు. పాల్వంచ కార్యాలయపు ఎఈ డి రాము ఇంజనీర్‌గా, సత్తుపల్లిలో పనిచేస్తున్న జి.నవీన్‌కుమార్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌గా, ఇక్కడే జెఈఓ గా విధులు నిర్వహిస్తున్న కిరణ్‌కుమార్ లను అశ్వారావుపేటకు అదే క్యాడర్‌తో తాత్కాలికంగా డిప్యుటేట్ చేస్తూ ఆర్డరిచ్చారు. ఇప్పటిదాకా కొనసాగిన గ్రామ పంచాయతీ మినిట్స్ బుక్‌తో పాటు, గడచిన మూడేళ్ళలో ఇచ్చిన ఇళ్ళ నిర్మాణాల అనుమతులకు సంబంధించిన వివరాలను కమీషనర్ స్వాధీనపరచుకున్నారు. మూడు పంచాయతీల పూర్తి భౌగోళిక స్వరూప మ్యాప్‌లు, ఉద్యోగుల సమాచారం, స్థిరచరాస్తుల రికార్డులు, ఇప్పటిదాకా డిపాజిట్లు, పెట్టుబడులు, ఆన్‌గోయింగ్ స్కీంలు, పెండింగ్ బిల్లులు, డిసిబి ట్యాక్సెస్, నాన్‌ట్యాక్సెస్, ఈవివరాల సమీకరణ, అలానే పంచాయతీ పేరిట ఉన్న బ్యాంకు ఖాతాలు క్లోజ్‌చేసి, మున్సిపాలిటీ పేరుతో కొత్త ఖాతాలు తెరవడం ఇత్యాది అధికారిక కార్యక్రమాలన్నీ మంగళవారమే శరవేగంగా పూర్తి చేయడం గమనార్హం. దీంతో ఈమూడు పంచాయతీలూ ఇకనుంచీ మున్సిపల్ పాలనకిందకు వచ్చేశాయి.

## వాటర్‌బాడీస్ సమీపంలో అనుమతులు ఇవ్వం : కమీషనర్

ఆమె చార్జి తీసుకున్న సందర్భంగా ప్రభాతవార్త కలిసి మాట్లాడింది. అశ్వారావుపేట సమగ్రాభివృద్ధికి తాను శాయశక్తులా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పారిశుధ్యం, వీధిదీపాలు, మురుగుకాల్వల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. వాటర్‌బాడీస్ సమీపంలో ఎలాంటి భవన నిర్మాణ అనుమతులు ఇవ్వమని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, అదేవిధంగా ఎల్‌ఆర్‌ఎస్ పూర్తికావాల్సిందేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిఓ డి రాము, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, పూర్వపు ఈఓ శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు న్యాయం ఐఎన్టియుసి గెలుపుతోనే సాధ్యం


**బలమైన కార్మిక సంఘం ఐఎన్టియుసి**

**శాసన మండల సభ్యులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం**




బూర్గంపహాడ్ /సారపాక ,జనవరి 28,ప్రభాతవార్త:

జాతీయస్థాయిలో బలమైన కార్మిక సంఘంగా ఉన్న ఐఎన్టీయూసీ ఐటీసీలు గుర్తింపు కార్మిక సంఘంగా గెలిపిస్తే కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని శాసన మండలి సభ్యులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం రాత్రి బూర్గంపహాడ్ మండలం సారపాక లోని ఐటిసి ప్రధాన గేటు ఎదురుగా ఐ ఎన్ టి యుసి,మిత్రపక్షాల జనరల్ బాడీ బహిరంగ సభ అధ్యక్ష,, కార్యదర్శులు యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఐఎన్ టి యు సి గెలుపుతోనే కార్మికులకు లాభంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే మార్పు కావాలి... ఐఎన్టియుసి రావాలని ఆయన అన్నారు.ఐటీసీ కర్మాగారంలో కార్మికులకు సంక్షేమం, భ ద్రత, వేతనం ఐఎన్టియుసి తోనే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.ఐఎన్టీయూసీ గెలు పుతో పరిశ్రమ క్యారిడర్ సాధ్యమవుతుందని ఆయన అన్నారు.కార్మికుల పిల్లలు కూడా అవకాశాలు కల్పించేలా, కార్మికులకు న్యాయం జరగాలంటే ఎన్నికల్లో గెలుపుతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. యూనియన్ బలంగా ఉన్నప్పుడే హక్కుల సాధన సాధ్యం చేసుకోవచ్చని ఆయన అన్నారు.కార్మికుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని ఆయన అన్నారు.కార్మికుల సానుకూలమైన నిర్ణయంతో ఓట్లు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఐఎన్టీయూసి గెలుపుతోనే కార్మికులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. ఐఎన్టీయూసీ గెలుపుతోనే కార్మికులకు మేలు ఎమ్మెల్యే పాయంఐటీసీలో జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నిక ల్లో ఐఎన్టియుసి గెలుపుతోనే కార్మికులకు మేలు కలుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు అన్నారు. మంచి వేతన ఒప్పందం కార్మి కులకు ఉద్యోగ భద్రత,కార్మిక సంక్షేమం జరగా లంటే ఈనెల 31 జరిగే ఎన్నిక ల్లో తప్పకుండా భారీ మెజార్టీతో ఐఎన్టియుసి మిత్రపక్షాల యూనియన్ గెలిపించాలని ఆయన అన్నారు. కార్మికుల అనేక సమస్యల పరిష్క రించేందుకు తాను ఎమ్మెల్యే గా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఐ ఎన్ టి యు సి గెలుపుతో మంచి వేతన ఒప్పందం జరిగించేందుకు ఇది సువర్ణ అవకాశమని ఆయన అన్నారు ఈ అవకాశాన్ని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకొని త్రాసు గుర్తుపై ఓటు వేసి ఐఎన్టియుసిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 13 వేతన ఒప్పందాలలో ఐఎన్టీయూసీ చేసిన ఒప్పందాలే కార్మికులకు రద్దు చేకూరాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మార వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ ఇప్పటికే నిర్మాణం చేపట్టేందుకు స్థానిక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు స్థలం చూపించారు. కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరగాలన్న పెర్మనెంట్ కార్మికులకు న్యాయం జరగాలన్న ఐఎన్టియుసి రాసి గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనీస వేతన ఒప్పందాలు చైర్మన్ జనక ప్రసాద్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసిలు చెన్నం ప్రసాద్, బట్ట విజయ్ గాంధీ, చెన్నం సత్యనారాయణ, బెల్లంకొండ రామారావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి ,మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ మహమూద్ ఖాన్, పెనుపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పత్తి వెంకటేశ్వర రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి ,బూర్గం పహాడ్ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు బాదం మణికంఠ రెడ్డి, చిప్ప రాజు, దాసరి సాంబ, రహీం ఖాన్, ఇంగువ రమేష్, చల్ల వెంకటనారాయణ, సుగుణ, నాయకులు కార్యకర్తలు కార్మికులు తదితరులు హాజరయ్యారు



# పైలెట్ ప్రాజెక్టు గ్రామం పొన్నెకల్లులో కోలాహాలంగా సంబురాలు

**సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రులకు పాలాభిషేకం**

**భారీ ర్యాలీ నిర్వహించిన సంక్షేమ పథకాల లబ్దిదారులు**

**అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత**

**తెలంగాణ ర్త్రాష అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి**

కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో కోలాహాలంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సంక్షేమ పథకాల లబ్దిదారులు, రైతులు, పేదలు, కూలీలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోలాహాలంగా పండుగ వాతావరణంలో సంబురాలను నిర్వహించారు.గ్రామం పైలెట్ ప్రాజెక్టు పథకం కింద ఎంపీ కావటం, ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసి ఆదుకోవడంతో ఆనందోత్సాహాలతో సంబురాలను నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపిపి మాలోత్ సరిరాంనాయక్ సంబురాలను ప్రారంభించారు.సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు.గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.అర్హులైన వారందరికీ దశల వారీగా సంక్షేమ పథకాలను అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఎవ్వరు కూడా అధైర్య పడొద్దని... అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా రైతులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.ప్రభుత్వం పొన్నెకల్లు గ్రామాన్ని మండలంలోనే పైలెట్ ప్రాజెక్టు పథకం కింద ఎంపిక చేయటం, 4సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జర్పుల లక్ష్మణ్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్లెల వసంతరావు, వల్లభనేని అశోక్, నాగండ్ల వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు మాలోత్ భావ్‌సింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్,దొడ్డ వేణు, దేవేండ్ల రామకృష్ణ, గుగులోతు గోపి, బోడ రాజేష్, గుండ్ల రమేష్,నల్లమోతు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# 31న కాంట్రాక్టు కార్మికుల మహా సభను జయప్రదం చేయండి



**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం రెండోవ మహాసభ ఈనెల 31న ఇల్లందులో జరుగు మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం జెకే ఫైవ్ ఓసి, లో కాంట్రాక్ట్ కార్మికుల మస్టర్ అడ్డ వద్ద సమావేశంలో, పిఎస్ సి డబ్ల్యూయుటియుసిఐ అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, డ్యూటీకి రాకపోతే పెనాల్టీ ల మీద పెనాల్టీలు వేసి కార్మికుల దగ్గర కాంట్రాక్టర్ ద్వారా ముక్కు, పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల ప్రతి నెల జీతం నుండి, కట్ చేసిన డబ్బులు వారి యొక్క సీఎం పిఎఫ్ ఖాతాలో, ఎందుకు జమ చేయడం లేదని ప్రశ్నించారు. జమ చేయక పోవడం సరికాదన్నారు. కనీసం కాంట్రాక్ట్ కార్మికులకు హక్కులు లేకుండా, సెలవులు లేకుండా జీతాలు పెంచకుండా కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఈ శ్రమ దోపిడిని అరికట్టాలని, కోల్ బెల్టు లో ఉన్న ఎమ్మెల్యేలకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన, సింగరేణి అధికారులతో మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. కండ్ల ముందే కార్మికుల చెమటతో, కట్టించిన క్వార్టర్సులను ఒక్కొక్కటిగా కూలుస్తున్నారు తప్ప అవి కార్మికులకు ఇయ్యటందుకు సింగరేణి యాజమాన్యానికి గాని ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచేందుకు ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు. ఈనెల 31న ఇల్లందులో ఎల్లన్న భవనంలో జరిగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల 2వ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులు సాధించేందుకు పోరాటా రూపాలు చర్చించేందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇల్లందు సింగరేణి కన్వీనియన్స్ వెహికల్ యూనియన్ సెక్రటరీ రెడ్డి బోయిన గోపి సంతు,యుగంధర్, జాన్ రాజ్, మంద పద్మ, శ్యామల సునీత సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు పూర్ణచందర్‌రావుకు ఘన సన్మానం



**చుంచుపల్లి, జనవరి 28 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం క్లబ్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన కోనేరు పూర్ణచందర్‌రావును మండలంలోని ఎన్‌కేనగర్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి శేషగిరిరావు, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, కృష్ణయ్య, కందిమల్ల ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దస్తగిరి , పోస్టల్ సత్యనారాయణ, కోనేరు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేయడం యువత బాధ్యత

**కొత్తగూడెం టౌన్, జనవరి 28 - ప్రభాతవార్త:**



యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ రక్తదాన అవగాహన, అవయవదాన పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... యువత సమాజ సేవ చేయడం ఓ బాధ్యతగా తీసుకోవాలని, రక్త దానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్ ను కాపాడటమే కాకుండా తమను తాము రక్షిచుకుంటారని అన్నారు. అలాగే, అవయవ దానం చేయడానికి కూడా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, బాడీ మెడికల్ కళాశాల కు దానం చేయడం ద్వారా నాణ్యమైన డాక్టర్ లను తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రి. బాలు, గౌరవ అధ్యక్షులు లగడపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి గుండపునేని సతీష్, సభ్యులు వెంకట్, జుబ్బు, రాజేష్, సతీష్, అక్రం పాల్గొన్నారు.

## 11 ఇసుక లారీలు పట్టివేత

**పాల్వంచ క్రైం, జనవరి 28 - ప్రభాతవార్త:**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను పాల్వంచ పోలీసులు, విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు చర్ల మండలంలోని ఇసుక ర్యాంపుల నుంచి ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న 11 లారీలను ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద సీజ్ చేసినట్లు తెలుస్తోంది. విజిలెన్స్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా 11 లారీలను పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## పీఆర్‌టియూ విజయంతోనే సమస్యల పరిష్కారం



**కల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త**

పీఆర్‌టియూ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పింగిళి శ్రీపాల్‌రెడ్డి విజయంతోనే ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్సీ బి. మోహన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి. వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కల్లూరు మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్‌సాహెబ్, రాష్ట్ర బాధ్యులు యండి. మౌలాలి, పఠాన్ రహీం, జిల్లా బాధ్యులు బోబోలు శ్రీనివాసరావు, బీరవల్లి శ్రీనివాసరావు, మండల బాధ్యులు పోట్రు మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా.. వార్త ప్రతిక

**పాల్వంచ టౌన్, జనవరి 28 - ప్రభాతవార్త:**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో... మారుతున్న కాలానికి అనుగుణంగా పత్రికా రంగంలో వార్తా జాతీయ దినపత్రిక ఒక సంచలనం సృష్టిస్తోందని, నిరంతరం ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తోందని అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ పాల్వంచ చైర్మన్ తాళ్లూరి హరిబాబు అన్నారు. స్థానిక పాల్వంచలోని తన కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా పరుగులు పెడుతున్న తరుణంలో పత్రికా రంగంలో తనకంటు ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. నింతరం ప్రజల సమస్యలను బహిర్గతం చేస్తూ ఇటు అధికారులు, అటు ప్రజల మధ్య వారదిగా ఉన్న పక్రతికను ఆయన అభినందించారు. విలేఖరులు రేయిపగలు తేడా లేకుండా నిరంతరం కష్టపడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారని అన్నారు. వాస్తవిక కథనాలను ప్రచురిస్తుందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులు, అక్కడ వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి కథనాలుగా ప్రచురించడంతో ఆయా గ్రామాల సమస్యలు అధికారుల దృష్టికి చేరుతున్నాయన్నారు. సమాజంలో పత్రికా రంగానికి ఎంతో విలువ ఉందని అన్నారు. రానున్న రోజుల్లో వార్తా పత్రిక ప్రజలకు, అధికారులకు వారది, సారధిలాగా ఉండాలని, నిత్యం ప్రజా సమస్యలపై వార్తా కథనాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్తా విలేఖరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..



**టేకులపల్లి ,జనవరి 28,ప్రభాతవార్త:**

నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంపై ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చిత్రపటాలకు మంగళవారం పాల అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అందేలాగా చూస్తామని. పేదలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తామని అన్నారు. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని , ఎవరు కూడా ప్రతిపక్షాలు చేస్తున్న అపోహాలు నమ్మొద్దని తెలిపారు. సంవత్సర కాలంలో అనేక అభివృద్ధి పథకాలను అమలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. స్వీట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, చందర్ సింగ్, దేవా, రెడ్యానాయక్, రసమళ్ళ నరసయ్య,గణేష్,పోషాలు రజిని, సరిత చిర్ర కళమ్మ, సర్దార్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి



**చంద్రుగొండ ప్రభాత వార్త**

మండలంలోని స్థానిక ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో తిప్పన పల్లి గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి నిర్వహించారు ఈ దాడిలో నలుగురు వ్యక్తులు పట్టుబడుగా వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు 5,160 రూపాయలు నగదు మరియు మూడు మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నారు వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

## నల్ల రిబ్బన్లతో నిరసన



**కల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త**

కల్లూరులో వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉద్యోగులు నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. అచ్చంపేట మార్కెట్ కమిటి కార్యదర్శి పై దాడి చేయడాన్ని ఖండిస్తూ నల్లరిబ్బన్లు ధరించి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి పర్యవేక్షకులు జగదీష్, సాత్విక, సంపత్, నరేష్ తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.




# తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు భవిష్యత్తు తీర్చిదిద్దుదాం

**-నర్సాపురం హెచ్.ఎం**

**బెక్కంటి శ్రీనివాసరావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాలతో పాఠశాల ఉపాధ్యాయుల సంయుక్త ప్రణాళికతో విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుదామని నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. డ్రాప్ అవుట్స్ పిల్లల విద్యార్థుల సంఖ్యను తగ్గించేందుకు నూరు శాతం పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అందుకు గాను గ్రామ విద్యపర్యవేక్షణ కమిటీలు నియమించి బడి మానేసిన పిల్లలను బడికి సక్రమంగా హాజరుకాని విద్యార్థులను గుర్తించి ఆయా గ్రామాలకు వెళ్ళి గ్రామ విద్యపర్యవేక్షణ



కమిటీ సహకారంతో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థులు సక్రమంగా బడికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం, హెమిటేషన్‌లో ఉన్న గ్రామాల నుంచి జిల్లా పరిషత్ నర్సాపురం పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం సాయంత్రం గ్రామవిద్య పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు తగు సూచనలు, సలహాలను అందించి విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా వచ్చేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని ఆయన తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ దుర్గారావు, ఫిజికల్ డైరెక్టర్ కే.జియా, రామకృష్ణాపురం హెచ్.ఎం సౌజన్య, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిశీలనపై విద్యార్థులకు క్షేత్రస్థాయి పర్యటన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



జాతీయ హరిత దళం (నేషనల్ గ్రీన్ కార్ప్స్) కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం కస్తూర్బా గాంధీ విద్యాలయం కేంద్రంలో విద్యార్థినిలకు ప్రకృతి పరిశీలనపై క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. మూడు రోజుల పాటు 50 మంది విద్యార్థినిలు క్షేత్రస్థాయి పరిశీలనకు తీసుకెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. కస్తూరిభా గాంధీ విద్యాకేంద్రంలో ఈ కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి చలపతి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎన్‌జీసీ రాష్ట్ర ఇంచార్జ్ రాజశేఖర్, ఎంఈవో సమ్మయ్యలు మాట్లాడుతూ ... మొదటి రోజు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం వద్ద నర్సరీను దుమ్ముగూడెం గోదావరి వద్ద హైడల్ ప్రాజెక్టును సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శోభారాణి, పర్ణశాల పాఠశాల ఇంచార్జ్ ఏ.జే.ప్రభాకర్, దుమ్ముగూడెం హెచ్.ఎం.రామారావు, ఉపాధ్యాయుడు టీ.వీ.సురేష్, పలువురు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం

*భద్రాచలం, జనవరి 28, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, కోదండరాం కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకుని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందజేసి స్వామి వారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మళ్ళీ తొలి తరం ఉద్యమ నేత, విశ్రాంత ప్రిన్సిపల్ తిప్పనసిద్దులు, తెలంగాణ జన సమితి నాయకులు రేపాక రామారావు గుప్తా, పూనేమ్ ప్రదీప్ కుమార్, నవీన్, ఆలయ సూపరెండెంట్ కత్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పశు వైద్య శిబిరం ప్రారంభం

*చర్ల, ప్రభాతవార్త :*

. చర్ల మండలం ఆర్.కొత్తగూడెంలో జరిగిన మెగా పశు వైద్య శిబిరాన్ని మంగళవారం గ్రామ కార్యదర్శి శోభ రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రామిక మాట్లాడుతూ .. పశువులు పెంపకం గురించి గేదెలలో ఉన్న గర్భకోశ వ్యాధులను నివారించి వాటి యొక్క పిండోత్పత్తిని ఎలా అభివృద్ధి పరచాలి, గర్భకోసి వ్యాధులు ఎలా నివారించాలన్న అంశాలను వివరించారు. గ్రామాలలో ఉన్న నాటుకోళ్ళు వ్యాధికి బారవుతున్న సందర్భంలో వాటికి కూడా మన దగ్గర మంచి మందులు వచ్చాయని, కోళ్ల వ్యాధి నివారణకు మందులు తీసుకొని వెళ్ళాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ రైతు కాంగ్రెస్ అధ్యక్షులు ఇందల గోపాల బుచ్చిబాబు, మాజీ సర్పంచ్ తుర్రం రవికుమార్, గొల్ల రాజబాబు, సోమరాజు, సున్నం గంగరాజు, కూరపాటి గంగరాజు, రామకృష్ణ, వేములవాడ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వ్యాఖ్యలు అభ్యంతరకరం

**-రాష్ట్ర ప్రభుత్వం,మంత్రివర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**-టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్**

*చర్ల, ప్రభాతవార్త :*



మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వ్యాఖ్యలు అభ్యంతరకరమని, రాష్ట్ర ప్రభుత్వం,మంత్రివర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ ధ్వజమెత్తారు. మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం వున్న 10 సంవత్సరాలలో ఎప్పుడైనా ఒక్క తెల్ల రేషన్ కార్డు అయినా ఇచ్చారా... కనీసం గ్రామసభలు నిర్వహించారా అంటూ ప్రశ్నించారు. ప్రజల్లో మీపై వస్తున్న వ్యతిరేకతకు తట్టుకోలేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై మంత్రులపై మీరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కపై, ఆయన సతీమణి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని, మీరు చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి లేనిచో మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరిచిన నాటినుండి రాష్ట్రంలో మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఒక్కొక్కటిగా ప్రవేశ పెడుతున్నది, ఈ విషయాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ వారి స్వలాభాలకోసం గ్రామ సభల్లో ప్రజలను రెచ్చగొట్టేలా చేశారని, ఇప్పటికైనా మీరు మీ పద్ధతిని మార్చుకోక పోతే గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును మళ్ళీ ప్రజలు ఇస్తారని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకొని, ప్రభుత్వానికి, మంత్రులకు,భట్టి, భట్టి సతీమణికుక్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యూత్‌కాంగ్రెస్ నేతలు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలు మేరకు భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట్ అధ్యక్షతన ప్రజా గాయకులు గద్దర్ మీద చేసిన వ్యాఖ్యాలను బిజెపి నాయకులు బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మతిన్, కుంచం వెంకటేష్, కాసబోయిన రామ్మూర్తి, పవన్ , ప్రణయ్, యూత్ కాంగ్రెస్ భద్రాచలం అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాచినేని భాను, యూత్ నాయకులు గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, ఏలూరి రాము, బందారు అజయ్, కాపుల నవీన్, వేముల అనిల్ కుమార్, రాహుల్, సాయి నాయక్, సాయి నాగరాజు, రమేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా లక్ష్యయాలను విస్మరించిన పాలకులు -పీడీఎస్‌యూ

**-భద్రాచలంలో 4,5తేదీలలో జరిగే**

**రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్లు ఆవిష్కరణ**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



విద్యారంగ బలోపేతం కోసం, పాలకులు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, ఫిబ్రవరి 4,5 తేదీలలో బత్తుల నగర్, (శుభం ఫంక్షన్ హాల్) భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు నామాల ఆజాద్, కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల విద్యార్థి రత్నాలు కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్, ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలశంకర్, రంగవల్లి, స్నేహలత లాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యారంగ సమస్యను పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్య కాషాయకరణ చేయడం కోసం యూనివర్శిటీలలో విసీల నియామకాలు గవర్నర్లకు కట్టబెట్టి రాష్ట్ర ప్రభుత్వాలను భాగస్వామ్యం చేయకపోవడం దుర్మార్గమన్నారు. విద్యారంగంలో మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో మత చాందస భావాలను చొప్పించేటువంటి మతోన్మాద విధానాలను తప్పికొడతామన్నారు. విద్యార్థులకు ఇవ్వవలసినటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్, మెస్, కాస్మొటిక్ బకాయిలను కూడా విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నటువంటి విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 4, 5 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో తీర్మానాలు చేసుకొని తీర్మానాల వెలుగులో భవిష్యత్తు కార్యాచరణ తీసుకొని, గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్ విద్యార్థి ఉద్యమ బలోపేతం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ ప్రశాంత్, నాయకులు నరసింహారావు సంధ్య, శృతి, అనూష, బాలకృష్ణ, సాయి, వర్ధన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రాములవారికి బంగారు ఆభరణాలు

*భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి మంగళవారం ఘనంగా బంగారు ఆభరణాలను విరాళంగా అందజేశారు. హైదరాబాద్ వాస్తవ్యులు సుదర్శన్ రెడ్డి అరుంధతి దంపతులు సీతా రామచంద్ర స్వామి వారికి ఒక కాసులపేరు రెండు గోల్డ్ చైన్లు నిరాళంగా అందజేశారు వీరికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి గోత్రనామాలతో పూజలు జరిపించారు. ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*రుద్రంపూర్, జనవరి 28 - ప్రభాతవార్త:* ఆర్ సి హెచ్ పి డివైసి కరిముల్లా ను ఫిట్ సెక్రటరీ శంకర్ బాబు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కలిసి సిహెచ్పి కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆర్సిహెచ్పి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు డస్ట్ ప్రాబ్లం ఎక్కువ ఉండటం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రతి షిఫ్ట్ నందు ట్యాంకర్‌తో వాటర్ కొట్టించాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్ లేదు దాని వెంటనే ఏర్పాటు చేయాలి, త్రాగునీటి సమస్య, వాంకోర్టు ఇష్యూ, యూనిఫామ్ ఇష్యూ, అదే విధంగా టెక్నీషియన్స్



తక్కువగా ఉండటం వల్ల టెక్నీషియన్స్‌ని వచ్చే విధంగా చూడాలని, సండేలలో ఉన్న అసమానతలు తీసేసి న్యాయబద్ధంగా ఉండేటట్టు చూడాలని, క్యాంటీన్ ఫెసిలిటీ మెరుగుపరచాలని కోరడం జరిగింది. దానికి ఆర్ సి ఎస్ పి డి వై సి కరీముల్లా సానుకూలంగా స్పందిస్తూ, జిఎం దృష్టికి తీసుకెళ్తామని, త్వరగా పూర్తయ్యే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ లింగ, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ గౌస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ ,క్రాంతి కుమార్, కుమార్, సాంబశివరావు, దాసరి శ్రీనివాస్, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ, కొలువురు శ్రీనివాస్, దూలం ప్రవీణ్ కుమార్, కండ నాగేశ్వరరావు, సుబ్బరాజు, సమ్మిరెడ్డి, లాల్ మహమ్మద్, క్రాంతి, గీకురు సత్యనారాయణ, యాకుబ్ పాషా, కోరి కిరణ్, రోశయ్య, రబ్బాని, భూక్యవెంకటేశ్వర్లు, వెంకట్ స్వామి, తలారి శ్రీనివాస్, నజీర్ నాయకులు కార్యకర్తలు డిఎల్ఆర్ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల పరిస్థితి వార్డు సభ్యుడికి ఎక్కువ

# సర్పంచ్ పదవికి తక్కువలా ఉంది: రేగా

**గ్రామసభల్లో పథకాల గురించి ప్రశ్నిస్తే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, కేసులు నమోదు చేయడం ఏంటి**

**డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్**

**పోలీస్ తూటాలకే భయపడలేదు మీ తాటాకు చప్పులకు భయపడేది ఎవరు**

**ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ ని ఎండగడతాం**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా**





*చంద్రుగొండ ప్రభాతవార్త* ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేల పరిస్థితి వార్డు సభ్యుడికి ఎక్కువ సర్పంచ్ పదవికి తక్కువ అనే చందాగా వాళ్ళ పరిస్థితి ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం చంద్రుగొండలో బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల, సమావేశాన్ని మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావటం కోసం అమలు కానీ హామీలను ఇచ్చి అధికారం చేపట్టిందని ఇచ్చిన హామీలను ప్రజల గ్రామసభ సాక్షిగా నిలదీస్తుంటే వాటికి సమాధానం చెప్పడం చేతకాకుండా ప్రతిపక్ష నాయకులపై దాడులకు చేస్తున్నారని ఇది వాళ్ళ అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని దాడులకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదని సమానంగా సమాధానం చెప్తామని అన్నారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలను, కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ.... కెసిఆర్ ను బిఆర్ఎస్ నాయకులను ఢీకొట్టే దమ్ము లేక అమలు కాని హామీలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడమే కాకుండా ఆరు గ్యారెంటీల కార్డు పేరుతో ప్రజలను మోసం చేశారని. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ ల కార్డుల్లో ఎమ్మెల్యేలు మంత్రులు సంతకాలు చేసి ప్రతి ఇంటికి ఇచ్చి ప్రభుత్వం అధికారంలో రాగానే వందరోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారని. కానీ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు అవుతున్న ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పి మాట మార్చి గ్రామసభల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రోజుకో మాట పూటకో అబద్ధం మాట్లాడుకుంటూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ఇదే గ్రామ సభలో ప్రజలు తమకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని నిలదీస్తే దానికి సమాధానం చెప్పే ధైర్యం లేని కాంగ్రెస్ నాయకులు దాడులకు పూనుకుంటున్నారు. అందులో భాగంగానే ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగటమే కాకుండా తిరిగి ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, కేసులు పెడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పొందుపరిచిన 420 హామీలు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో విడిచేది లేదని ప్రజాక్షేత్రంలో ఈ మోసాలను ఎండగడుతూనే ఉంటామన్నారు. తెలంగాణ సాధించుకున్న కేసీఆర్ వారసులుగా మేమందరం ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీస్ తూటాలకే భయపడలేదు. మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల తాటాకు చప్పులకు భయపడేదని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడ్డ మేడా మోహన్ రావు, కొడెం రవి, ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, జరిగిన ఘటనపై విచారణ చేపట్టారని. మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజా, జిల్లా అధికార ప్రతినిధి సూర్య ప్రకాశ్ రావు, అశ్వరావుపేట మాజీ ఎంపీపీ జి శ్రీరామ్ మూర్తి, మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు ధారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, భూపతి రమేష్ సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, కారం వెంకటేశ్వర్లు, రాందాస్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, నరుకుల్ల వాసు, చాపలమడుగు రామరాజు, టౌన్ పార్టీ అధ్యక్షుడు సూరా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, కేలోతు శ్రీనివాస్ నాయక్, గాదె లింగయ్య, మద్దిరాల చినుపిచ్చయ్య, బడికల శ్రావణ్, గుగులోతు ప్రవీణ్ ప్రకాష్, పోశం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన మసీదు కమిటీ సభ్యులు

*కొత్తగూడెం టౌన్, జనవరి 28 - ప్రభాతవార్త:* రామవరం 6వ వార్డులోని నయం ఖురేషి మసీదుకు దగ్గర ఉండి రోడ్ వేయించిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చాలా సంవత్సరాల నుండి మసీదు కట్టినప్పటి నుండి మసీదుకు వెళ్లాలంటే వర్షాకాలంలో బురద బురద ఉండేది. ఈరోజు రోడ్డు వేపించడం వల్ల మసీదు పెద్దలు సంతోషం వ్యక్తం చేసి కాపు సీతాలక్ష్మిని అభినందించారు. మసీదు పెద్దలు షమ్మీ, షరీఫ్, ఖయ్యుం,రహీం తదితరులు ఉన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వినతి



*కొత్తగూడెం టౌన్, జనవరి 28 - ప్రభాతవార్త:* జూలూరుపాడు ప్రైవేట్ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తెలంగాణ వ్యవసాయ మార్కెట్ జారీచేసిన జీవో నెంబర్ 58 ప్రకారం ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో జూలూరుపాడు మండలంలో గిరిజనేతరులకు లైసెన్స్ పొంది ఉంటే ఏజెన్సీ ప్రాంతాల్లో వర్తించదని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తగూడెం ఆర్డీవోను కలిసి వినతి పత్రాన్ని అందించారు. గిరిజనేతరులు పొందిన లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య కుమార్ నాయక్, గిరిజన నాయకులు హరి నాయక్, సేవలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జరపల లచ్చు నాయక్, గుగులోత్ బాలు నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులే మనకు గుర్తింపును తీసుకొస్తాయి

**- ముగిసిన మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం**

**- సన్మాన కార్యక్రమంలో వేల్పుల దామోదర్**





*కొత్తగూడెం టౌన్, జనవరి 28 - ప్రభాతవార్త:* మనం పదవిలో ఉన్న సమయంలో మనం చేసిన అభివృద్ధి పనులే మనకు ప్రత్యేక గుర్తింపును ఇస్తాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారంతో కొత్తగూడెం మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం పూర్తి అయింది. దీంతో పదవీ విరమణ చేసిన కౌన్సిల్ సభ్యుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన వార్డులో అన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడ్డానని అన్నారు. వార్డులో తాను చేసిన అభివృద్దే తనను మరలా గెలిపిస్తాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా అర్హులైన వారందరికీ అందేలా చూశానని అన్నారు. ఈసందర్భంగా పలువురు ఆయనను శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు.



# సింగరేణి రిటైర్డ్ పెన్షనర్ ఆత్మీయ సమావేశం

**కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:** సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బి.ఎం.ఎస్)అనుబంధం సింగరేణి రిటైర్డ్ పెన్షనర్ ఆత్మీయ సమావేశం స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో టీ వి సూరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్, ఏబీకేఎంఎస్, జేబీసీసీఐ మెంబర్, ట్రస్టు బోర్డు, వేజ్‌బోర్డు మెంబర్ పి మాధవ నాయక్, బీఎంఎస్ మాజీ వేజ్‌బోర్డు మెంబర్ లట్టి జగన్మోహన్‌లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... సింగరేణిలో రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన చర్చించడం జరిగింది. సీఎం పిఎఫ్ బోర్డులో జరిగిన కుంభకోణాలు, అవకతవకలు మరియు కార్మికుల పెన్షన్ కొనసాగింపు ఏర్పడుతున్న ముప్పును తెలియజేశారు. దీర్ఘకాలికంగా



కొనసాగుతున్న సీఎం పిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం మూలాన ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మారెడ్డి గారు సీఎం పిఎఫ్ బోర్డు సభ్యులైన తర్వాత అనేక అవకతవకలను ఎండగట్టి హైకోర్టులో కేసు వేసి పోరాటం చేస్తున్నది కేవలం బి ఎం ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. కావున రిటైర్డ్ కార్మికులు సంఘటితంగా ఈ సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బి ఎం ఎస్ కృషివలన సిపిఆర్ఎంఎస్ ఎన్ఈలో సభ్యులు కాని వాళ్ళు సభ్యులుగా నమోదు చేసుకోవడానికి చివరి అవకాశం గా 31 మార్చ్ 2025 లోగా .. 60000 చెల్లించి సభ్యులుగా నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు. బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు అందే విధంగా కృషి చేశారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క కొత్తగూడెం ఏరియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏరియా ఉపాధ్యక్షులు గా సంగం చందర్, ఏరియా కార్యదర్శిగా వి వెంకటేశ్వర రావు. ఏరియా ఆర్గనైజషన్ సెక్రటరీలుగా కె రాజమొగిలి, కుమార స్వామి, మాధవ రెడ్డి, టీ. పి. వి శివ రావు, అల్లి ప్రకాష్, ఏరియా జాయింట్ సెక్రటరీలుగా బీమా, పి ఉమామహేశ్వర రావు, ఎన్ లిరయ్య, సీతారాములు, వి.ఎన్ మూర్తి, ట్రెజరర్‌గా రామ్మూర్తి ఎన్నుకోవడం జరిగింది.

# కాలపరిమితి ముగిసిన కొత్తగూడెం మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:** రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బృందానికి పదవి విరమణ సందర్భంగా సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం సన్మానించారు. టీబీజీకేస్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, ఎంపీపీ బాదవత్ శాంతి, ఎంపీటీసీ కూసాన వీరభద్రం, వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, బండారి రుక్మంగాధర్ రావు, అంబుల వేణుగోపాల్, దూడల బుచ్చయ్య, కేశంశెట్టి సుజాతలను సన్మానించి వారి సేవలను కొనియాడాఇరు. జాతీయ కార్మిక రత్న అవార్డు తీసుకున్నా రాసూరి శంకర్‌ని, సెంట్రల్ వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికైన శైలేష్ కిరణ్‌ని సన్మానించడం జరిగింది. వీరితో పాటు వివిధ యూనియన్ల లో పనిచేసిన వారు టీబిజికేస్ మీద నమ్మకంతో గతంలో టీబీజీకేస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఉండి కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని 20 మంది టీబీజీకేఎస్ యూనియన్ లో జాయిన్ అవ్వడం జరిగింది. జాయిన్ అయినవారు శనిగరపు( బోరింగ్) శంకర్, అనుదీప్, నాగరాజు, విజయ్, అన్వర్, అరుణ్, సత్యనారాయణ, రాము, రవి, వెంకట్రావు, రామారావు మరి కొంతమందిని టీబీజీకేఎస్ బిఆర్ఎస్ కండువాగప్పి మిర్యాల రాజి రెడ్డి యూనియన్‌లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ వసికార్ల కిరణ్, కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, మీసాల మురళి, కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, ఆవునూరి సంజీవరావు, లిక్కి చంద్రశేఖర్, అశోక్, సూర్యనారాయణ, సూరజ్, తిరుపతి, అమరేందర్, విజయ భాస్కర్, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్యాం బాబు, సూరిబాబు మొయినుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

## - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, జనవరి 28 - ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ముఖ్యంగా ఇటీవల వరంగల్, బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల, వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏటీఎంలలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. సామాజిక



బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరపునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాలను, పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీములకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారు జీవిత బీమాలు చేసుకునే విధంగా ప్రచారం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యదర్శి, చైర్మన్లపై దాడికి ఖండన

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 28 - ప్రభాతవార్త:** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి చైర్మన్‌లనపై రైతుల ముసుగులో కొంతమంది అపరిచిత వ్యక్తులు చేసిన దాడిని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వ ర్లు, సిబ్బంది ఖండిం చారు. మార్కెట్ కమిటీ ఉద్యోగి రైతుకు, వ్యాపారస్తునికి మధ్యవర్తిగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా, రైతులకు న్యాయం జరిగే విధంగా విధులు నిర్వర్తిస్తారని, మూర్ఖులు అధికారులపై దాడులు చేస్తున్నారన్నారు. దీనిని ఖండించాలన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి : కామేష్



**కొత్తగూడెం టౌన్, జనవరి 28 - ప్రభాతవార్త:** బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని, వెంటనే క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రజయుద్ధ నౌక గద్దర్‌పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలని, బీజేపీ భావజాలం ఉన్న వ్యక్తులకే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందన్నట్లుగా బండి సంజయ్ వ్యాఖ్యలు వున్నాయని ఇది రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని అవమానించడమే అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ భావజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో వుందా అని నిలదీశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన అవార్డులు సంజయ్ వ్యాఖ్యల వల్ల మోదీ ప్రభుత్వాన్ని దిగ్గజార్చినట్లుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం ప్రతీఒక్కరినీ కదిలించిన వ్యక్తి గద్దర్ అని, తెలంగాణ ఉద్యమంలో బండి పాత్ర ఎంటో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి స్థాయిని మరిచి గద్దర్ పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి రాష్ట్రప్రతి తొలగించాలని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పరాక్రమ్ దినోత్సవం



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 28 - ప్రభాతవార్త:** నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి భూక్య ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ ప్రోత్సాహంతో పరాక్రమ్ దివస్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి. అనురాధ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి యువతకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. అందులో ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి అందజేయడం జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ సంగీత, లక్ష్మీ, నాగేశ్వరరావు, విజయ కుమారిలు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**జూలూరుపాడు, జనవరి 28 - ప్రభాతవార్త:** ఫిబ్రవరి 2న జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీపీజీపీడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి ఎదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం మాట్లాడుతూ.. రాష్ట్రం లోని 12,769 గ్రామపంచాయతీల్లో 60 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. 2021 సంవత్సరం పిఆర్సీ నివేదిక ప్రకారం అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ముప్పై శాతం పిటిమెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60ను విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న నైపుణ్యం కలిగిన వారికి 24,500, సెమి, ఆన్ స్కిల్డ్ పారిశుధ్య కార్మికులకు 22,100, 18000 వేతనాలను అమలు చేసారని వెల్లడించారు. గ్రామ పంచాయితీల్లో జీవో 60 అమలు చేయం పోవడంతో నెలకు 9,500 రూపాయల తక్కువ వేతనం ఇస్తున్నారని ఆవేద నవ్యక్తం చేశారు. ఈ మహాసభలకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి, ముద్దా బిక్షం, మధుసూదన్ రెడ్డి యాకుబ్ షావలి, హాజరౌతారన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, రాయలసిద్దు, తెల్ల మహేష్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# గొప్పలు చెప్పారు... ప్రజలకు తిప్పలు తెచ్చారు.

**ప్రజలకు రంగులు ప్రపంచం చూపిస్తానని చెప్పి అంధకారంలో నెట్టారు.**

**ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి మోసం చేస్తున్నారు.**




*బోనకల్లు. ప్రభాతవార్త*

,,కాంగ్రెస్ నాయకులు ప్రజలకు గొప్పలు చెప్పి ప్రజలకు తిప్పలు తెచ్చారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈ రాష్ట్రంలో ప్రజలకు రంగుల ప్రపంచాన్ని చూపిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీల అమలు చేస్తామని చెప్పి దేవుని సాక్షిగా బాండు రాసి ప్రమాణం చేసి ప్రచారం చేశాడన్నారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు 6 గ్యారంటీల పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా అందజేయలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనిజర్ల మండలంలో గ్రామ సభల్లో మాట్లాడటం అవివేకమన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా బట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో 2021లో ఆయన చేతుల మీదే గానే ఐదు మండలాల్లో రేషన్ కార్డులు పంపిణీ చేసిన విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. ఇలాంటి అబద్ధాలు మాట్లాడడంలో ఆయనకే సరిపోతుందని వివరించారు. నియోజకవర్గంలో 131 గ్రామపంచాయతీలతోపాటు మధిర మున్సిపాలిటీ లో 22 వార్డులు ఉన్నాయన్నారు. కానీ కేవలం ఐదు చిన్న గ్రామపంచాయతీలను సంక్షేమ పథకాలను అందించడం కోసం ఎంపిక చేసుకోవడం ఈ ప్రభుత్వా చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ఇంకా 126 గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను అందించవలసి ఉందన్నారు. వారు ఇచ్చిన హామీలు ఐదు గ్రామాలకు ఇవ్వడానికి ఏడాదిన్నర కాలం పట్టిందని మరో 129 గ్రామాలకు ఎన్ని సంవత్సరాల్లో ఇస్తారో వారికే తెలియాలని ఎద్దేవ చేశారు . ఈ నియోజకవర్గంలో ఐదు మండలాలలో కెసిఆర్ ప్రభుత్వంలో 79 వేల మందికి ఒకేసారి రైతుబంధు వారి ఖాతాల్లో జమ చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ఐదు మండలాల్లో కేవలం 4175 మంది రైతులకు మాత్రమే రైతు భరోసా కల్పించారన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వెలువుల్లా పథకాలు వస్తాయని చెప్పి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని ప్రజలను మరోసారి మోసం చేశారన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం తన సొంత నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అందజేత కార్యక్రమంలో ప్రజలకు కనిపించకుండా పక్క నియోజకవర్గంలో సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం దారుణం అన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉన్నది నిజమో... కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటల్లో అంతే నిజం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామసభల్లో ప్రజలు నిలదీస్తుంటే ప్రతిపక్ష పార్టీపై నిందల మోపుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసేదాకా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధుర మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు కొనకంచి నాగరాజు, మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, పారా ప్రసాద్, తన్నీరు పుల్లారావు, కంచర్ల బాబు, రాజారావు, జెడి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ గా కర్నాటి

*బోనకల్, ప్రభాతవార్త :*



మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు( కోటి) ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం కలకోట ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తన నియామకం పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మండలానికి చెందిన వ్యక్తిని ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించడం పట్ల మల్లు భట్టి విక్రమార్కకు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్, జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావులు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎంపికైన కర్నాటి రామకోటి శ్వరరావుకు అభినందనలు తెలిపారు.

## సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ ను సత్కరించిన యుటిఎఫ్



*బోనకల్. ప్రభాతవార్త,,*

గణ తంత్రదినోత్సవం నాడు గౌరవ కలెక్టర్ చే ప్రశంసా పత్రం అందుకున్న సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ పివి పద్మావతి ని మంగళవారం నాడు టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేయడం జరిగింది.గతంలో కూసుమంచి మండల సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించి పదవ తరగతిలో 100 ఫలితాలను మరియు 10 జీపీఏను సాధించి ఇంటర్ రిజల్ట్ లో కూడా 100 ఫలితాలు సాధించేందుకు కృషి చేసినందుకు మరియు బోనకల్ సోషల్ వెల్ఫేర్ పాఠశాల వాతావరణ పరిస్థితులలో ఉంచడం లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు వారి సర్వతో ముఖ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గాను ప్రిన్సిపల్ ని రాష్ట్ర ప్రభుత్వం సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు .రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షులు చిన్న రంగారావు మండల ఉపాధ్యక్షులు, పి. గోపాలరావు, మండల ఆడిటర్ పి నరసింహారావు, మండల కార్యదర్శి జి నిర్మల, పి. రాణి, శశికళ, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు కే లక్ష్మణరావు, ఏ. అంజయ్య సోషల్ మీడియా ఇంచార్జ్ నరేంద్ర సింహం, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మాడ్స్ అధ్యాపకులు శ్రీదేవి పాల్గొన్నారు,

## చిన్నబీరవల్లి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్స్ పంపిణీ


*బోనకల్. ప్రభాతవార్త,,*

మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు ఆగాల పుల్లారావు ఇటీవల బైక్ ప్రమాదంలో కాలు ప్యాక్చై హాస్పటల్లో వైద్యం చేయించుకున్నారు గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు 60,000 మంజూరు అయింది గూడపాటి నరేష్ కు 16,500 చెక్ మంజూరు అయింది అట్టి చెక్కులను ఆధ్వర్యంలో నేడు పంపిణీ చేయడం జరిగింది గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కార్యదర్శి భూషి శివాజీ, గౌరవ అధ్యక్షులు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి ఖమ్మంపాటి యోహాన్ బుద్ధ భూపాల్, గౌరవ సభ్యులు కోటపర్తి సతీష్, సోమ శాంతయ్య, జడ లక్ష్మయ్య, లింగాల అంజి, గడ్డం వెంకటేశ్వర్లు, దొంతిబోయిన కొండ, యూత్ కాంగ్రెస్ గుజ్జు సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు కిన్నెర శీను, మారుతి వెంకన్న, మారుతి శీను, మొదలగు వారు పాల్గొన్నారు

## టెలికం బోర్డ్ అడ్వైజర్ నెంబర్ ఉమ్మనేనికి సన్మానం.

*బోనకల్. ప్రభాతవార్త,,*

మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మంగళవారం టెలికం బోర్డు



అడ్వైజరి నెంబర్ ని కృష్ణకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. గోవిందపురం గ్రామానికి చెందిన ఉమ్మినేని కృష్ణ అంచలంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు సహకారంతో తనకు ఈ పదవి వచ్చిందని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. సన్మానం చేసిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు బోయినపల్లి మురళి షేక్ జానీ మీయా షేక్ షాజహాన్ తదితరులు ఉన్నారు

## 30న శివరాత్రి ఉత్సవాల నిర్వహణపై సమీక్ష

*మధిర జనవరి 28 ప్రభాతవార్త*

రానున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మధిర లో వేంచేసి ఉన్న మహిమాన్విత శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో జరిగే శివరాత్రి తిరుణాల కార్యక్రమాల నిర్వహణపై ఈనెల 30న అధికారులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో సమీక్షలు నిర్వహించనున్నట్లు ఇవో జగన్మోహన్రావు తెలిపారు. మధిర తాసిల్దార్ తో కూడిన అధికారుల కమిటీ శివరాత్రి సందర్భంగా నిర్వహించే స్వామివారి కల్యాణము జాతర వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు ఇతర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై నిర్వహణ కమిటీగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.

ఈ క్రమంలో ఉత్సవాల ను పురస్కరించుకొని నిర్వహించే జాయింట్ వీల్ ఇతర దుకాణ సముదాయాల ఏర్పాటుకు సంబంధించి వేలంపాటను వాయిదా వేయడం జరిగిందని, తిరిగి ఎప్పుడు నిర్వహించేది అధికారుల సమీక్ష అనంతరం వెల్లడించడం జరుగుతుందని ఈవో తెలిపారు.ఈనెల 30న జరగాల్సిన వేలంపాట... ఈనెల 30 తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానం వద్ద తాసిల్దార్ ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాటు కొరకు అధికారుల తో సమీక్ష సమావేశం జరుగుతున్నట్లు శివాలయం ఈవో జగన్మోహన్రావు ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ గా కోటి

*మధిర జనవరి 28 ప్రభాతవార్త*

మ్తధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన కర్నాటి రామకోటేశ్వరరావు( కోటి) ని నియమించారు. ఈయన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా క్రియాశీలకంగా వివిధ హోదాలో పని చేస్తూ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అనుచరునుడిగా ఉన్నారు. ప్రస్తుతం కలకోట సొసైటీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. మధిర మండలానికి చెందిన ఆత్మ కమిటీ మెంబర్లు1, నిడమానూరు వంశీకృష్ణ 2, దారా బాలరాజు 3, దుంప వెంకటేశ్వర రెడ్డి 4, ఆదిమూలం శ్రీనివాస్ 5, మైలవరపు శ్రీలక్ష్మి 6, అల్లాడి గోపాలరావు లతోపాటు మరో 24 మందిని కమిటీ మెంబర్లుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎంపిక చేసి సిఫారసు చేసినట్లు సమాచారం.

## పేదల ఖాతాలోకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.

*.మధిర జనవరి 28 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం రైతులు, లబ్ధిదారుల ఖాతాలో జమ చేసింది. సోమవారం గ్రామంలోని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 47 మందిని గుర్తించిన అధికారులు వారి ఖాతాల్లో ఒక్కొక్కరికి తొలి విడతగా రూ 6000 లను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి అర్హత జాబితాను గుర్తించిన తక్షణమే ఖాతాలలో నిధులను జమ చేయడం పట్ల గ్రామానికి చెందిన రైతులు కూలీలు గ్రామం మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీకృష్ణడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు.

# డబుల్‌వాసులకు మంచినీటి ట్రబుల్

**-దుమ్ముగూడెం డబుల్‌బెడ్‌రూంలో ఉన్న ప్రజలకు మిషన్‌భగీరథ నీళ్ళు అందక అవస్థలు**

**-ఎస్సీ కాలనీ వాసులదీ అదే మొర**

**-స్థానిక ఎమ్మెల్యే పరిశీలించి ఆదేశాలు ఇచ్చినా పట్టింపులేదంటున్న ప్రజలు**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందించింది అన్న ఆనందం కన్నా మంచినీళ్ళు అందట్లేదనే బాధనే ఎక్కువగా ఉందని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం నివాసులు ఆందోళన చెందుతున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో 25 ఎస్టీ కుటుంబాలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు గత ప్రభుత్వం అందించింది. ఆనాటి నుంచి ఆ డబుల్‌బెడ్‌రూం ప్రాంత వాసులకు మంచినీటి ఇబ్బందులు తలెత్తాయి. మిషన్‌భగీరథ పథకం ద్వారా పైపులైన్‌లు నిర్మించినా చుక్క నీరు కూడా రావడం లేదంటూ అక్కడ ప్రజలు ఆందోళన బాట పట్టారు. రెక్కాడితే కానీ డొక్కాడని వారికి కూలీ నాలీ పనులకు వెళ్ళకుండా రోజంతా మంచినీరు తెచ్చుకోవడానికే సమయం సరిపోతుందని ఆందోళన చెందుతున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెంలో పర్యటించిన సమయంలో డబుల్‌బెడ్‌రూం వాసులు ఎదుర్కొంటున్న మంచినీటి, రహదారుల సౌకర్యాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళగా ఎమ్మెల్యే వారిని పరామర్శించేందుకు వెళ్ళారు. ఎమ్మెల్యే ముందు తమ గోడును విన్నవించుకున్నా అక్కడి ప్రజలు ముఖ్యంగా రెండు సమస్యలు తీర్చాలని, మంచినీటి సౌకర్యం, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల మధ్యలో రహదారి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. దీంతో సంబంధిత మిషన్‌భగీరథ, పంచాయతీ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి డబుల్‌బెడ్‌రూం వాసులకు సక్రమంగా మిషన్‌భగీరథ అందించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో రెండు రోజుల పాటు మిషన్‌భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది మంచినీటి సమస్యపై సర్వే నిర్వహించారు. తరువాత ఆ సమస్యను పట్టించుకోకుండా వదిలేశారనే ఆరోపణలు వినవస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే వారికి ఇచ్చిన హామీ ప్రకారం రహదారి సౌకర్యాన్ని నిర్మించారు కానీ మంచినీటి ఇబ్బంది మాత్రం తీర్చలేకపోయారు. డబుల్‌బెడ్‌రూం నివాస ప్రాంతంలో చేతి పంపు నిర్మించినా గ్రామంలో గ్రౌండ్ వాటర్ లెవెల్ లేకపోవడంతో ఒక్క బిందె నీరు రావడానికే ఎంతో సమయం పడుతుందని, 25 ఇండ్లకు సరిపడే మంచినీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని అక్కడి ప్రజలు వాపోతున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 9 రోజుల పాటు ముత్యాలమ్మ అమ్మవారి జాతర జరుగుతున్న తరుణంలో బంధువులు అధిక సంఖ్యలో ఇండ్లకు వస్తారని, నీటి సమస్య వేధిస్తుందని వారు వాపోతున్నారు.

**-ఎస్సీ కాలనీ వాసులదీ అదే గోస**

దుమ్ముగూడెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నివాసులతో పాటు పక్కనే ఉన్న ఎస్సీ కాలనీవాసులదే కూడా అదే మంచినీటి గోస వినపడుతుంది. గ్రామశివారులో ఉన్న తమకు మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్ళు సక్రమంగా అందడం లేదని, మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నామని, అక్కడి ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో గతంలో 50వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ హెడ్ ట్యాంకు ఉండేది. గతంలో ఇంతకంటే ఎక్కువ మంది గ్రామజనాభ ఉండగా వారందరికి సక్రమంగా నీరు అందేదని, మిషన్ భగీరథ పథకం వచ్చిన తరువాత దుమ్ముగూడెం గ్రామంలో 90వేల లీటర్ల కెపాసిటీ, 20వేల లీటర్ల కెపాసిటీ గల రెండు వాటర్ హెడ్ ట్యాంకులను అప్పటి ప్రభుత్వం నిర్మించింది. కానీ రెండు వాటర్ ట్యాంకులకు పూర్తి స్థాయిలో భగీరథ నీళ్ళను నింపి గ్రామస్తులకు సరఫరా చేస్తున్న గ్రామశివారులో ఉన్న డబుల్‌బెడ్‌రూం వాసులకు ఎస్సీ కాలనీ వాసులకు సక్రమంగా నీరు అందడం లేదని, అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఆ ప్రాంత వాసులు ఎదుర్కొం టున్న మంచినీటి సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని అక్కడ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**-మంచినీళ్లు అందేలా చర్యలు చేపడతాం**
**-మిషన్‌భగీరథ ఇంట్రా ఏఈ**

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం వాసులకు ఎస్సీ కాలనీ వాసులకు మిషన్‌భగీరథ మంచినీళ్ళు అందేలా చర్యలు చేపడతామని మిషన్‌భగీరథ ఇంట్రా ఏఈ ఉపేందర్ ప్రభాతవార్తకు తెలిపారు. గతంలో ఆ ప్రాంతంలో సర్వే నిర్వహించామని, స్థానిక పంచాయతీ సిబ్బందితో సంయుక్తంగా మరొకసారి సర్వే నిర్వహించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను త్వరిత గతిన పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## గిరి బిడ్డలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం**

భద్రాచలం, జనవరి 28, ప్రభాతవార్త :



గిరి బిడ్డలు చక్కగా చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ఆకాంక్షించారు. మంగళవారం భద్రాచలం విచ్చేసిన ఆయన గిరిజన బీఈడీ కళాశాలను సందర్శించారు. సందర్భంగా విద్యార్థులతో ఆయన మమేకమై మాట్లాడుతూ దేశంలోనే ఏకైక గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలం లో ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న మన దేశానికి చెందిన సుమారు 7 లక్షల మందిని వెనక్కి పంపించేందుకు అమెరికా ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. తక్కువ జీతంతో పని చేస్తున్న మన వారిని వెనక్కి పంపి అక్కడ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఆ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకుందన్నారు. చదువుతూనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, చదువుతూనే సంఘంలో గౌరవం పెరుగుతుంది అన్నారు. మీరు మీ గ్రామాలకు వెళ్లినప్పుడు ఖాళీ సమయంలో చుట్టుపక్కల ఉన్న విద్యార్థులకు చదువు నేర్పాలని కోరారు. అనంతరం విద్యార్థులు కళాశాలలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఉపాధ్యాయులు నవీన్, కిషోర్, బోధ నేతర సిబ్బంది, తెలంగాణ జన సమితి నాయకులు తిప్పన సిద్ధులు, రేపాక రామారావు గుప్తా, పూణేం ప్రదీప్ కుమార్, బి. దేవదానం, ఎం నాగిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, నబి సాహెబ్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్టియుసి తోనే కార్మికుల అభివృద్ధి

**-తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిన నరసింహులు**

సారపాక, ప్రభాతవార్త : టిఎన్టియుసి మిత్రపక్షలతోనే కార్మికుల అభివృద్ధి సాధ్యమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిన నరసింహులు పేర్కొన్నారు. ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిఎన్టియుసి విజయాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. ఐటీసీ కర్మాగారం గేటు ఎదుట సోమవారం రాత్రి నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎన్ టీయూసీ నాయకులకు కార్మికుల సమస్యల మీద పూర్తి అవగాహన ఉందన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందాలు చేసిన ఘనత తమదే అన్నారు. టీఎన్టీయూసీని అధిక మెజారిటీతో గెలిపించి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకే బోస్ మాట్లాడుతూ.. కార్మికులతో పాటు వారి కుటుంబసభ్యుల అభ్యున్నతే తమ ధ్యేయమన్నారు. మంచి మెడికల్ స్కీంతో పాటు ఉత్తమ రిటైర్మెంటు బెనిఫిట్లు అందించామన్నారు. టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. డిపెండెంట్ స్కీమ్ ప్రవేశపెట్టి కార్మికులకు మేలు చేశామని వివరించారు. కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వాన్ని గెలిపించాలన్నారు. ఐటీసీ టీఎన్టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ... తాము నూతన పథకాలు ప్రవేశపెడతుంటే ఇతర సంఘాలు వాటికి కోత పెడుతున్నాయన్నారు. తమను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ముందు భద్రాచలం నుంచి సారపాక వరకు ద్విచక్ర వాహనాలతో భారీగా ప్రదర్శన చేపట్టారు. సమావేశం అనంతరం ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వి.రత్నాకర్రావు, ఎం.ప్రసాద్, గల్లా నాగభూషయ్య, చావా మహేశ్వరరావు, కూరపాటి శ్రీనివాసరావు, ఎండీ. అజీజ్, వేణు, వట్టం నారాయణదొర, వాసిరెడ్డి చలపతి, కొడాలి శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.




## ఆల్ పెన్షనర్స్ కార్యాలయంను సందర్శించిన ఎమ్మెల్సీ కోదండరాం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మొదటి తరం తెలంగాణ పోరాట యోధులు తిప్పన సిద్ధులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఇరువురిని సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పెన్షనర్స్ కార్యాలయం కోసం స్థలం ఇప్పించి, నిర్మాణంకు కూడా చేపించేలా మా సమస్యగా ప్రభుత్వాన్ని కోసం పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ .. వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి తప్పనిసరిగా స్థలం కేటాయింపు చేయిస్తామని హామీ ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనం ప్రదీప్, ఆల్‌పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వి ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, సంఘం సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యక్షుడు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, మురళీకృష్ణ, ఐలయ్య, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, విష్ణు మొలకల బదరీనాథ్, రమణ రావు, రవన్న, నాగరాజు, భైరు నరసింహారావు తోట నాగేశ్వరరావు, అక్కయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలి

**-ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాంకు గురుకుల బోధకులు వినతి**

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్ కు మినిమం టైమ్స్ స్కేల్ ఇచ్చి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని భద్రాచలం గిరిజన గురుకుల టీచర్స్, లెక్చరర్స్ భద్రాచలం మంగళవారం వచ్చిన ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్‌కు వినతి పత్రం అందజేశారు. గిరిజన గురుకులాల్లో దాదాపు 90 శాతం మంది గిరిజన ఉపాధ్యాయులు, లెక్చరర్స్ పనిచేస్తున్నారని 20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగ భద్రత కల్పించలేదని వాపోయారు. సమాన పనికి సమాన వేతనం లభించడం లేదని తక్షణమే మినిమం టైమ్ స్కేల్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ని కోరారు. పేరుకే పార్ట్ టైం ఉద్యోగం అని, పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఇకనైనా తమకు ఉద్యోగ భద్రత కల్పించి, 12 నెలల వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని హామీ ఇచ్చారు. గిరిజన గురుకులాల పార్ట్ టైం ఉద్యోగుల నాయకులు దేవన్ బాబు, జివిఎల్, రాంబాబు, వీరభద్రం తోటమల్ల బాలయోగి, సరోజిని, హేమలత, వసుమతి, రాజేశ్వరి, శిరీష, లీల, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి**

**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జనవరి 28, ప్రభాత వార్త**

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీని డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్ధాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్‌లో ఖమ్మంకు చెందిన పరిటాల జ్వలిత్‌కు మొదటి ర్యాంక్

**ఖమ్మం జనవరి 28, ప్రభాతవార్త**

మధ్యప్రదేశ్ ఇండోర్లో జరగబోతున్న జాతీయ సబ్ జూనియర్ , క్యాడేట్స్ నేషనల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ ర్యాంకులను టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మంగళవారం విడుదల చేసిన ర్యాంకులలో ఖమ్మం పట్టణానికి చెందిన పరిటాల జ్వలిత్ ఇండియన్ ర్యాంక్ 1 గా నిలిచాడు. ఇండియన్ మొదటి ర్యాంకు సాధించిన పరిటాల జ్వలిత్‌ను జిల్లా యువజనల క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి అభినందించారు భారతదేశ 1 ర్యాంకు సాధించడం ఖమ్మం పట్నానికే గొప్ప విజయం గా భావించవచ్చునని ఈ ఘనత సాధించిన పరిటాల జ్వలిత్ కోచ్ మూర్తి లను జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి అభినందించారు అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్ అభినందిస్తూ భారతదేశంలోని ఖమ్మం టేబుల్ టెన్నిస్ కు గుర్తింపు తీసుకు రావడంలో అసోసియేషన్ ముందడుగులో ఉందని దీనిని సాధించడంలో కోచ్ సాంబమూర్తి ప్రతిభను అభినందించడానికి మాటలు రావటం లేదని ఇలాంటి ర్యాంక్ ని సాధించిన పరిటాల జ్వలిత్ వారి తండ్రి పరిటాల చలపతిరావు తల్లి లక్ష్మీలను జిల్లా అధ్యక్షులు అభినందించారు.

## మాస్ శానిటేషన్‌ను ప్రారంభించిన కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 28 ప్రభాతవార్త**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల ఎన్టీఆర్ సర్కిల్ నుండి సీసీ సర్కిల్ వరకు మాస్ శానిటేషన్ ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పులుకొల్లు నీరజ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. రోడ్డు సైడ్ డ్రైన్ క్లీనింగ్, స్లీపింగ్, డివైడర్ మధ్యలో కలుపు, బుష్ కటింగ్, ఉదయం 5:30 నుండి 1:00 మ.వరకు డివిజన్ కు ఇద్దరు చొప్పున 60 డివిజన్ నుండి120 మంది కార్మికులతో మాస్ శానిటేషన్ ను నిర్వహిస్తున్నట్లు శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య తెలిపారు. పదో డివిజన్లో గల పెద్ద కాలువను పరిశీలించారు. బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ రోడ్లపై వేస్తే జరిమానా విధించాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్ఎస్పి క్యాంప్ లో నర్సరీ ఏర్పాటు పనులను నర్సరీ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. పారిశుధ్య పర్యవేక్షణలో భాగంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ లకు జవాన్లకు వాకిటాకీలను అందించడం జరిగింది. వాకిటాకీలో మొదటిగా మేయర్ గారు మాట్లాడటం జరిగింది. ఖమ్మం నరసింహా స్వామి గుట్ట పై పార్క్ ఫౌంటెన్ మరమ్మత్తు పనులను మేయర్ పరిశీలించారు. త్వరగాతిన పనులు పూర్తి చేసి వాడుకులకు తీసుకురావాలని అన్నారు. 44 డివిజన్ నందు రైతుల కొరకు నిర్మిస్తున్న రైతు బజారు పనులను నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సహాయ కమిషనర్ షఫీ ఉల్లా, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, రమేష్, మల్లయ్య, భీమయ్య, షేక్ బాబు, జవాన్లు. ఏ ఈ లు శ్రీనివాస్, కుమార్ స్వామి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీజీ కాలేజీ ప్రాంగణం నందు ఏర్పాటుచేసిన విందు లో మాస్ శానిటేషన్లో పాల్గొన్న కార్మికులతో వారితో కలసి భోజనం చేశారు.



## అభివృద్ధి పనులపై కలెక్టర్ తో చర్చించిన ఇల్లందు ఎమ్మెల్యే

**ఖమ్మం జనవరి 28, ప్రభాతవార్త:**

ఇల్లందు ఎమ్మెల్యే కోరంకనకయ్య, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ని మంగళ వారం కలెక్టరేట్‌లో కలిసి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గం మండలాల్లో పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు పై చర్చించారు.

## కార్పొరేషన్ లో పొరుగు సేవల సిబ్బందికి ఉత్తమ సేవలకు గుర్తింపు

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 28 ప్రభాత వార్త**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పొరుగు సేవల సిబ్బందికి ఖమ్మం మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారి తన ఛాంబర్ నందు ఉత్తమ సేవా ప్రశంసల పత్రాలన్ను అందజేశారు. వారితోపాటు కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, ఆర్టికల్చర్ ఆఫీసర్ రాధిక,జి శ్రీనివాస్, శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య ఉన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సౌండ్, లైటింగ్, సీటింగ్, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ**

**భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి ఆధునికీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జనవరి 28, ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, నగరంలోని భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారుచేయడం, కళాక్షేత్రంలో సైడ్ ఫ్యాన్ లను తొలగించి, ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. కళాక్షేత్రంలో ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. కళాక్షేత్రంలో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.




# ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి

**- యూత్‌కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు సూరపరెడ్డి తరుణ్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :*

ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు కేంద్రప్రభుత్వం పద్మశ్రీఅవార్డు ప్రకటించాలని యూత్‌కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు సూరపరెడ్డి తరుణ్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు ప్రజాకవి గద్దర్‌పై కేంద్రసహాయమంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో



నిర్వహించిన నిరసన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై కేంద్రహోంశాఖ సహాయమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నావన్నారు. అందులో భాగంగానే నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం స్పందించి బండి సంజయ్‌ను క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని, తెలంగాణ నుంచి ప్రతిపాదించిన గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తొలుత కేంద్రసహాయమంత్రి బండిసంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల నాగరాజు, లక్ష్మిప్రగతి, సతీష్, శివ, లికిత్, ప్రవళిక, నరేష్‌కుమార్, హనుమంతు, కరణ్‌రెడ్డి, అజిత్, సాదిక్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మందా కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :*



మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం మందా కృష్ణమాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో మందా కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ, బోయిళ్ల వెంకటేశ్వర్లు, బోయిళ్ల నర్సింహారావు, చిట్టాల రజిత, ఉసికెల కొండయ్య, మోదుగ వెంకటేశ్వర్లు, దేపాక నర్సయ్య, మందా కృష్ణ, బాసిపోగు వెంకటేశ్వర్లు, బోయిళ్ల సత్యం, పొడుతూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ప్రొఫెసర్ జయశంకర్‌భవన్‌లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సంక్షేమం సంస్థ ప్రగతి టీబీజీకేఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, ఇజ్రాయిల్, బి.పవన్‌కుమార్, కె.రామాచారి, ముఖేష్‌కుమార్, సేవా, మురళికృష్ణ, ఇమ్రాన్, రేహాన్, ఏడుకొండలు, సమర్పన్, మహేష్, లక్ష్మినారాయణ, రాజేంద్రప్రసాద్, రమేష్, సుధాకర్, శంకరయ్య, సురేష్, శంకర్, రామారావు, హబీబ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకొత్తూరులో హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :*

మణుగూరు పీహెచ్‌పీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గొల్తకొత్తూరు గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సుజాత, కృష్ణ, ప్రేమ్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో ప్రభుత్వపథకాలు ఆదివాసీలకు మాత్రమే అమలుచేయాలి

**- మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏఎస్‌పీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :*



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ఆదివాసీలకు మాత్రమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్(ఏఎస్‌పీ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డీటీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ, రైతుభరోసాలతో పాటు కొత్తరేషన్‌కార్డులు ఏజెన్సీ ఏరియాలో 1/70, పీసా చట్టాలకు అనుకూలంగా ఆదివాసీలకే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈసం సూర్యబాబు, మండల అధ్యక్షులు సోలం హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఅంగన్‌వాడీ సెంటర్‌లో కరివేపాకు, మునగ మొక్కలు నాటాలి

**- మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :*



ప్రతిఅంగన్‌వాడీ కేంద్రం ఆవరణంలో కరివేపాకు, మునగ మొక్కలు నాటాలని మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతువేధిక నందు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మునగ, కరివేపాకుతో ఎన్నో ఉపయోగాలున్నాయని అన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామపంచాయతీలో అరెకరం విస్తీర్ణంలో రైతులతో మునగ మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించినట్లు, ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ప్రతిగ్రామపంచాయతీలోని నర్సరీలో మునగ, కరివేపాకు మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, ఏవో రాహుల్‌రెడ్డి, ఏఈవో హారిక, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పీకే-1 సెంటర్‌లో సెల్‌టవర్ నిర్మాణం నిలిపివేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :*



మణుగూరు పీకే-1 సెంటర్‌లో సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని మణుగూరు, విఠల్‌రావునగర్, శివాజీనగర్, గాందీబొమ్మ సెంటర్ గ్రామాల ప్రజలు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఇప్పటికే సెల్‌టవర్ నిర్మాణాన్ని అడ్డుకొని మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, జిల్లా కలెక్టర్, జయింట్ కలెక్టర్, మణుగూరు పోలీసులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని అయినా నిర్మాణ పనులు చేపట్టడంతో అడ్డుకున్నామన్నారు. ఇప్పటికైనా మండలంలోని ప్రభుత్వ అధికారులు ప్రత్యేకచొరవ తీసుకొని నిర్మాణాన్ని నిలిపివేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాలకు సెల్‌టవర్ రేడియేషన్ వల్ల నష్టం జరుగుతుందని, అందుకే నిర్మాణాన్ని అడ్డుకుంటున్నామని, అధికారులు ఎవరూ నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని వారు కోరారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 28.*

మంగళవారం అశ్వాపురం మండల పర్యటనలో భాగంగా అశ్వాపురం ఎమ్మార్వో కార్యాలయం లో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అశ్వాపురం మండలానికి చెందిన 34మంది లబ్దిదారులకు 34,03,944/లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ, ఎంపీడీఓ వరప్రసాద్,నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్, ఎస్కే ఖదీర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులందరికీ భరోసా అందిస్తాం: కోరం



**ఇల్లెందు, జనవరి 28, (ప్రభాతవార్త):** అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చారు. ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయడానికి హర్షిస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రాళ్ళు, రప్పలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని ఆరోపించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం అందిస్తున్నారన్నారు, సాగు చేసుకుంటున్న నిజమైన రైతులకే రైతు భరోసా అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల మాదిరిగా తీసుకెళ్తున్నారని కొనియాడారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులన్నిటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలకు, భయాందోళనలకు గురికావద్దని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు నేరుగా అర్హులైన లబ్ధిదారులను కలిసి ఆ పథకాలు వారికి అందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకు ముందు పట్టణంలోని గోవింద్ సెంటర్ నుండి జగదాంబ సెంటర్ వరకు ఎడ్ల బండ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అనసూర్య, నాయకులు దొడ్డ డానియల్, పులి సైదులు, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్ల శ్రీనివాసరావు, ఉల్లింగా సతీష్ తదితరులు ఉన్నారు.

# ఫాసిస్ట్ పాలను కొనసాగిస్తున్న కేంద్రం..



**ఇల్లెందు, జనవరి 28, (ప్రభాతవార్త):** దేశంలో మహిళలు, మైనార్టీలు, గిరిజనులు, వెనకబడిన వర్గాల ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దాడులు చేస్తూ ఫాసిస్ట్ పాలనను కొనసాగిస్తున్నదని సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ జాతీయ నాయకురాలు రాయల రమక్క, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ ఆరోపించారు. మండలంలోని పోచారంలో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో పేదలు మరింత పేదలవుతున్నారని, ధనవంతులు రోజురోజుకు మరింత ధనవంతులుగా మారుతున్నారన్నారు. పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలమైన విధానాలను ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని ఆరోపించారు. బడా పారిశ్రామికవేత్తలు వేల కోట్లు ఎగ్గొడుతుంటే, దేశ సంపదను దిగమింగుతుంటే వారికి మాత్రం రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆవేదన చెందారు. ఈ తరుణంలో బడుగు జీవులను చైతన్యం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సిద్ధాంతాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని పాలకులు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యారన్నారు. దేశంలో, రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, వేతన జీవులకు సరైన వేతనాలు లేవని, వాటికోసం కార్మిక, కర్షక లోకాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం లాగే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నదన్నారు. ఇదేవిధంగా పరిస్థితులు కొనసాగితే కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ముద్దాభిక్షం, నాయని రాజు, శంకర్, బోసు, కుమార్, అజ్మీర బిచ్చు, వెంకన్న, సావిత్రి, అజయ్, కిరణ్, శాంతారావు తదితరులు ఉన్నారు.

# సీతారామ నీళ్లను ఇల్లందుకు మళ్ళించాలి..

## అఖిలపక్ష నేతల డిమాండ్



**ఇల్లెందు, జనవరి 28, (ప్రభాతవార్త):** ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల రైతులకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని ఈనెల 27న హైదరాబాదులో కలిసి ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ మొదటి దశలో ఇల్లందు నియోజకవర్గాన్ని విస్మరించడంతోపాటు రెండో దశలో కూడా ప్రాజెక్టు ఉద్దేశాన్ని నీరుగార్చారన్నారు. ఈ దశలో చేపట్టిన పనుల్లో కూడా అన్యాయం చేయాలని చూస్తున్నట్లుగా ఆయనకు తెలిపామన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ దుష్ట సంకల్పంతో ఈ ప్రాజెక్టు మొదటి దశను ఇష్టానుసారంగా డిజైన్లను మార్చి అశ్వరావుపేట మీదుగా తీసుకెళ్లి ఆంధ్రలో కలిపారని ఆరోపించారు. దీని మూలంగా ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, వైరా నియోజకవర్గాలకు చెందిన చిన్న, సన్నకారు రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుట్రలు నిరసిస్తూ గతంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ విషయాలపై చర్చించిన అనంతరం ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారన్నారు. రోళ్ళపాడు పెద్ద చెరువును రిజర్వాయర్ గా ఏర్పాటు చేసి గుండాల లాంటి ప్రాంతానికి నీరు అందించవచ్చు అన్నారు. అదేవిధంగా బయ్యారం పెద్ద చెరువులోకి నీళ్లు అందించడతో పాటు తులారం ప్రాజెక్టు స్థాయిని పెంచి అక్కడ కూడా సరఫరా చేయొచ్చన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల్లోని పలు గ్రామాలకు సీతారాం ప్రాజెక్టు నీళ్లను అందించే అవకాశం కూడా ఉందని వేం నరేందర్ రెడ్డి కి చెప్పినట్లు తెలిపారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతానికి ప్రాజెక్టు నీళ్ళు అందే వరకు విశ్రమించబోమని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, అఖిలపక్ష నాయకులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, గోపగాని శంకర్రావు, తాళ్లూరు కృష్ణ, క్లింట్ రోజ్, బండారి మోహన్ రావు, బాన శ్రీను, మన్యం మోహన్, అంజన్న తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**టేకులపల్లి,జనవరి 28, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మేస్ చార్జీలు క్షేత్రస్థాయిలో అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యాభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మండలాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులు ఐటీడీఏ ద్వారా అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి పాటుపడాలని పి డి ఎస్ యు జిల్లా నాయకులు బి భరత్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో రోజురోజుకు ఫుడ్ పాయిజన్ ఘటనలు పెరిగిపోయాయని, ఆ ఫుడ్ పాయిజన్ ఘటనలు మళ్లీ మళ్లీ పునరావృత్తం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెంచిన మెస్ చార్జీలను క్షేత్రస్థాయి లో అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక విద్యావ్యవస్థ గాడితప్పుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 30 నిధులు కేటాయించి నూతన విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు అరుణ్, లోకేష్, నవీన్, చందు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# గోర్ బోలి భాషను గుర్తించాలి

**ఇల్లెందు, జనవరి 28, (ప్రభాతవార్త):** రాజ్యాంగంలోని 8వ, షెడ్యూల్లో చేర్చి గోర్ భోలి భాషను అధికార భాషగా గుర్తించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఫారెస్ట్ గ్రౌండ్ లో సోమవారం ఆ సంఘ సమావేశం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేకమంది ఈ భాషను మాట్లాడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. ఫిబ్రవరి 15న జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సెలవు ప్రకటించాలని కోరారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని నియమించి ఏజెన్సీలో 100 ఉద్యోగాలను స్థానిక గిరిజనులతో భర్తీ చేయాలన్నారు. 1/70, పిసా, అటవీ హక్కుల చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు జాటోత్ శ్రీనివాస్, నునావత్ బాలాజీ, బన్సీ లాల్, మోహన్, పూర్ణచందర్, నవీన్ ఉన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి....చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి



**టేకులపల్లి,(ప్రభాత వార్త):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ గ్యారెంటీగా ఏడో గ్యారెంటీని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారెంటీ ల అమలులో విఫలం అయిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్ష ఐఎఫ్టియు నాయకులు డి ప్రసాద్ అన్నారు . ఫిబ్రవరి 20వ తారీఖున చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. 9వ మైలు తండాలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .....కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల అమలు చేయడంలోవిఫలం అయిందని అంతేకాకుండా ప్రజాస్వామ్యం ఏడవ గ్యారెంటీగా ఇచ్చి నేడు నిర్బంధాన్ని తెలంగాణలో పెంచుతుందని అన్నారు . నాటి కెసిఆర్ పాలనను నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతు భరోసా,రుణమాఫీ,మహిళలకు 2500 రూపాయలు జమ,వికలాంగులకు, వితంతువులకు 4000 రూపాయల పింఛను ఇంకా తదితర గ్యారెంటీ ల అమలులో అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వంపై ప్రజలు ఉద్యమించాలని ఆయన కోరారు.ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో చంద్య,బుద్రు, తారాచందు,హాతిరాం, భాష తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే కోరం..



**ఇల్లెందు, జనవరి 28, (ప్రభాతవార్త):** నియోజకవర్గంలోని కామేపల్లి మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కై మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి చర్చించారు. మండలంలోని రోడ్ల మంజూరు తో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు తదితర సమస్యలపై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన ప్రతి పేదవానికి అందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కనకయ్య తెలిపారు.

# పేటలో రజక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

### పాల్వంచ రెవెన్యూలో జరిగిన ఘటనపై ఖండ నదాడికి పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్

*అశ్వారావుపేట రూరల్, జనవరి 28, ప్రభాతవా ర్త*

పాల్వంచ మండలంలో చాకలి చిటికెన ముసలయ్యపై, అడ్డు వెళ్లిన కందుకూరి రాము, కృష్ణ తేజలపై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ అశ్వారావుపేట రజక సంఘం మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు బుక్కురి బుజ్జిబాబు మాట్లాడుతూ పాల్వంచ రెవిన్యూ పరిధిలోని శ్రీనివాస కాలనీ గ్రామం పక్కన గల 817/1/2 సర్వే నెంబర్ లో పట్టా కలిగి ఉన్నటువంటి చిటికెన ముసలయ్య భూమిలో పంటకు నీరు పెట్టేందుకు వెళ్లిన భూమి యజమాని చిటికెన ముసలయ్యపై సముద్రాలసైదులు ,రామకృష్ణ ,కోటిపల్లి



సాయిబాబా తన కుమారులు మహేష్ ,రమేష్ లు వారితో పాటు సుమారు 40 మందిని కిరాయి మనుషులను తీసుకుని వెళ్లి ముసలయ్యని కర్రలతో విచక్షణారహితంగా కొట్టి ,దాడి చేసి గాయపరిచినారు. ముసలయ్యపై దాడి చేసిన దుర్మార్గులు సాయంత్రం వరకు అదే పొలంలో హల్చల్ చేస్తూ మోటార్లను పీకి వేసి. అదే పొలంలో మద్యం సేవిస్తూ, జల్సాలు చేస్తున్నా పోలీసు వారు కనీసం కన్నెత్తి కూడా చూడకుండా ముసలయ్య ఇచ్చిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ కూడా వెంటనే చేయకుండా నిర్లక్ష్యం వహించడం చూస్తే. ఇది ముందుగానే పోలీసులతో సముద్రాల సైదులు, రామకృష్ణలు మాట్లాడుకొని జరిగిన ఘటనగా కనిపిస్తున్నదని ఇలాంటి ఘటనను అధికారులు ప్రోత్సహిస్తే ప్రజలు అభద్రతాభావానికి గురై, శాంతిభద్రతల సమస్యగా మారుతుందని ఇంత నిర్లక్ష్యం వహించడం పోలీసు వారికి తగదని. ముసలయ్య గారిపై దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని, దోషు లపై చర్య తీసుకోవడంలో పోలీసుల నిర్లక్ష్యం విడనాడాలని, వెంటనే వారిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకోవాలని. ముసలయ్య కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, ముసలయ్య భూమిని ముసలయ్యకి అప్పగించి, పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సెక్రటరీ శ్రీను, పలాంటి సాయి నారాయణ, అప్పన్న, కృష్ణ, పోత్రాజు, రాజు, వరలక్ష్మి, దుర్గమ్మ, నరసమ్మ, లక్ష్మి, చిన్న, రాయల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## రాంబాబుకు ఆర్థిక చేయూత



*దమ్మపేట,ఏజెన్సీ,జనవరి 28 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని లచ్చాపురం గ్రామానికి చెందిన రావూరి రాంబాబు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన చికిత్స కొరకు దిశా కమిటీ సభ్యురాలు యేసుమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయం, ఒక నెలకు సరిపడా నిత్యవసరకులను అందించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఇశ్రాయెల్, తెలంగాణ రాష్ట్ర ఆదివాసి పాస్టర్స్ కార్యదర్శి కోంద్రు శ్యాంబాబు, జోసెఫ్, మల్కారం మాజీ ఎంపీటీసీ నాయుడు శ్రీను, వెస్లీ ,సునీల్, వంశి, పుల్లారావు తంగేళ్ల విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సూపర్ బజార్లను అభివృద్ధి పరచాలి

### కార్మికులకు మెరుగైన సేవలు అందించాలి

*కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:*

సింగరేణి కార్మికుల గృహ అవసరాలను తీర్చడానికి కొత్తగూడెం లో సూపర్ బజార్ ను స్థాపించి అన్నీ రకాల వస్తువులను ఒకే చోట లభించేలా చూశారని, ఈ సూపర్ బజార్ల నిర్వహణకు ఒక ఏం.డి. ని కూడా నియమించారని, కానీ ఈ సూపర్ బజార్లు ఇప్పుడు కార్మికుల అవసరాలకు తగ్గట్టుగా సేవలు అందించలేక పోతున్నాయని, వాటిని అభివృద్ధి పరచి సరైన పాలనాధికారులను నియమించి కార్మికుల, వారి కుటుంబాల అవసరాలను తీర్చాలని నేడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) నాయకులు వంగ వెంకట్, ఎస్.వి.రమణమూర్తిలు ఆరోపించారు. ఈ మేరకు సింగరేణి సి అండ్ ఏం.డి శ్రీ ఎన్.



బలరామ్‌ను ఆయన చాంబర్‌లో కలసి సూపర్ బజార్ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సూపర్ బజార్లకు ఎన్నికలు జరపాలని, పాలకమండలి లేక అభివృద్ధి పనులు కుంటుపడి నిర్వహణ లోపంతో నడుస్తున్నాయని, సూపర్ బజార్ కార్మికులకు పే రివిజన్ మరియు ఏరియర్స్ చెల్లించాలని, అర్హత కలిగిన సిబ్బందిని నియమించాలని, సూపర్ బజార్లను కంప్యూటరైజేషన్ చేయాలని వారు కోరారు. డిజిటల్ పేమెంట్ సిస్టమ్ ను అమలు చేయాలని, అవినీతిని నిర్మూలించాలని, రామవరం లో పాడుబడిన సూపర్ బజార్ స్థానంలో సూపర్ బజార్ కాంప్లెక్స్ నిర్మించాలని, అన్నీ రకాల గృహోపకరణాలు, సరుకులు అందుబాటులో ఉంచడానికి బడ్జెట్ సపోర్ట్ ఇవ్వాలని, ఎల్పి గ్యాస్ కొరత లేకుండా సక్రమంగా కస్టమర్లకు సరఫరా అయ్యేలా చేయాలని సి అండ్ ఏండిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన సి అండ్ ఏం డి సూపర్ బజార్ల అభివృద్ధికి చర్యలు గైకొని కార్మికులకు మెరుగైన సేవలు అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వంగ వెంకట్ తెలిపారు.

## గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

*దమ్మపేట,ఏజెన్సీ, జనవరి 28 ప్రభాతవార్త :*

ప్రజా గాయకుడు గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు సరికాదని వాటిని వెంటనే ఉపసంహరించు కోవాలని దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాకా రమేష్ అన్నారు. 1969 నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తన గళాన్ని వినూత్న శైలిలో గట్టిగా వినిపించిన తెలంగాణ ప్రజా కవి గద్దర్ అని, పారిశుద్ధం పై బుర్రకథలతో ప్రజలకు అవగాహన కల్పించి, విప్లవ రచయితల సంఘం ద్వారా ప్రజలను ఎంతగానో చైతన్యపరిచారని అటువంటి చరిత్ర కలిగిన గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు సరికాదని వాటిని ఉపసంహరించుకుని కుటుంబ సభ్యులకు, అభిమానులకు క్షమాపణ చెప్పాలని కాక రమేష్ డిమాండ్ చేశారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినం వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిపి లు ఏ. ఎస్పీ ,ఎసిపిలు,ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమ్మోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొద్కలెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పొలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని. ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామని, బాధ్యాయుతంగా పనిచేయాలని. నేరాలను కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని.

మహిళలకు సంబందించే వచ్చే కేసుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, ఏ. ఎస్పీ చేతన్ తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## ఖమ్మం డీఇవోపై చర్యలు తీసుకోవాలి..

### టీపీటీఎఫ్ డిమాండ్

**కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.శ్యాంసుందర్, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మంగళవారం డిమాండ్ చేశారు. డీఈవో బదిలీలు, కౌన్సిలింగ్‌లో విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. గత వారం జిల్లాకు 36మంది స్పౌజ్, ఉపాధ్యాయులు 46మంది పరస్పర బదిలీల్లో జిల్లాకు వస్తే నేటికి వారికి నియామక ఉత్తర్వులు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. ఇంతకు ముందు జనరల్ ట్రాన్స్ఫర్స్‌లో నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది స్పౌజ్ ఉపాధ్యాయులు మంచి స్దానాలు కోరుకున్నారని, వారిపై ఏలాంటి చర్య తీసుకోలేదని తెలిపారు. ప్రమోషన్లు తీసుకొని రివర్షన్ వచ్చిన వారిని నిబంధనలకు విరుద్దంగా 17శాతం హెచ్ఆర్ఏ లోపోస్టింగ్‌లు ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికే టీపీటీఎఫ్ జిల్లా కమిటీ కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఉన్నతాధికారులు వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షులు బి.నాగు, మండల ప్రధాన కార్యదర్శి డి.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్‌రెడ్డిని కలిసిన దొడ్డిగర్ల ప్రభుదాస్

**కామేపల్లి,జనవరి 28 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జీ తుంబూరు దయాకర్‌రెడ్డిని కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన దొడ్డిగర్ల కోటయ్య ప్రభుదాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్ళగా వాటి పరిష్కారానికి సానుకూలతను వ్యక్తం చేశారు. ఈ

# కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కారేపల్లి జనవరి 28 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని టియు సి ఐ (గిగిడి) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. కారేపల్లి లో మంగళవారం ధరావత్ సక్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఒకప్పుడు మాదారం డోలమైట్ మైన్ వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి దోలాయమానంగా మారిందన్నారు.. అయితే కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వ విధానాల వల్ల స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న సంఘటిత అ సంఘటిత రంగ కార్మికులకు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు, కళకళలాడిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయడానికి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అదానికి అంబానికి అప్పజెప్పడం కోసం నష్టాల పేరున దానిని




దివాళి తీసే మోడీ ప్రభుత్వం యొక్క దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని వారు కోరారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు కార్మిక మంత్రి లేకపోవడం శోచనీయమని వారన్నారు వెంటనే రాష్ట్ర కార్మిక మంత్రిని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు, కార్మిక సమస్యల మీద కలవడానికి వెళ్తే కార్మిక మంత్రి లేకపోవడం దారుణమని అది ముఖ్యమంత్రి దగ్గర ఉండటం వలన వారి దగ్గరకి వెళ్ళటం కష్టంగా ఉందని తెలిపారు టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పనిచేస్తున్న హమాలీ మోటారు భవన నిర్మాణం గ్రామపంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు, దేశ ఉత్పత్తి రంగంలో కీలకంగా మారిన కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడి గురవుతున్నారని వారు ఆరోపించారు, కావున రాబోయే కాలంలో వారి సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(గిగిడి) కార్మిక సంఘం పెద్ద ఎత్తున కార్మికుల సమీకరించి వారి హక్కుల కోసం పోరాడుతామని ఈ పోరాటాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ఎస్కే పాషా, బాదావత్ వీరు, నరాటి వెంకటేశ్వర్లు, జోగా నాగేశ్వరరావు, సంపత్, రవి, ఏ ఐ కేయూఎస్ డివిజన్ అధ్యక్షులు తేజ, ప్రసాదు,తదితరులు పాల్గొన్నారు....

## ముగిసిన కబడ్డీ పోటీలు

కారేపల్లి,జనవరి 28 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా కబడ్డీ క్రీడకు ఆదరణ పెరుగుతుందని,నేడు పల్లెలకు పట్టుకొమ్మల్లా కబడ్డీ పోటీలు మారాయని జిల్లా నాయకులు ఉమ్మడి తిరుపతిరావు అన్నారు.కారేపల్లి మండల కేంద్రంలో క్రాస్రోడ్ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,ఎస్సై ఎన్ రాజారామ్ లు హాజరై క్రీడలను తిలకించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని,సాంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించిన కమిటీ నిర్వాహకుల్ని అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణిస్తే విద్యార్థుల మానసిక వైఖరి బలపడి దృఢ సంకల్పంతో ఖచ్చితమైన నిర్ణయాలను తీసుకునే వేసులుబాటు కలుగుతుందని అన్నారు.అనంతరం



కబడ్డీ క్రీడల్లో మొదటి బహుమతిని పొందిన కారేపల్లి టీం, ద్వితీయ బహుమతి పొందిన గార్ల మండలం సీతంపేట జట్టు సభ్యులను అభినందించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు,తొగర శ్రీను,కమిటీ నిర్వాహకులు అనిల్,దిలీప్,వినయ్, తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుడికి ఆర్థిక సహాయం

వైరా, జనవరి28,ప్రభాతవార్త:

వైరాకు చెందిన షేక్ అబ్రహం నిరుపేద వికలాంగుడికి గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఎఫ్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా రూ.5వేలను మురళీకృష్ణ హాస్పిటల్ లో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ల సంయుక్త ఆధ్వర్యంలో మా పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవడం మా దంపతులకు ఆనందంగా ఉందని అన్నారు. జివిస్సి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్బాబు, వరలక్ష్మి దంపతులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ ద్వారా ఎంతోమంది అండగా ఉంటూ సేవలందిస్తున్న మీ దంపతుల సేవలు ప్రజలు



మరువలేరని అన్నారు. ఇంకా మరెన్నో మీ అత్యున్నత సేవలు అందించాలని వారన్నారు. అన్యోన్యమైన మీ దాంపత్యం ఇలాగే కొనసాగాలని వెంకటేశ్వరస్వామి ఆశీసునసలు మీ దంపతులకు మీ కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. అనంతరం రెండు క్లబ్ల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదలను నిరుపేదలను వికలాంగులను ఆదుకుంటూ పేద విద్యార్థులను పై చదువులకు ఆర్థికంగా సహాయపడుతూ గత 18 సంవత్సరాలుగా



సేవలు, అందిస్తున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులతో మీ దంపతులు ఇంకా అనేక సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మురళీకృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. క్లబ్ సభ్యులందరూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ లగడపాటి ప్రభాకర్రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్,గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ జాలా పుల్లారావు, జాల మహాలక్ష్మి, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ల సభ్యులు రాయపూడి వెంకటేష్, పోలా శ్రీనివాసరావు, గంగవరపు కిషన్రాయి, మురళీకృష్ణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 6 నుంచి శివాలయ పరివార దేవతా సహిత ప్రతిష్టాపన మహోత్సవం

పాల్వంచ టౌన్, జనవరి 28 - ప్రభాతవార్త:

వచ్చే నెల ఆరో తారీకు నుండి పదో తారీకు వరకు శ్రీశ్రీశ్రీ శివాలయ పరివార దేవతా సహిత ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నారు. దీంతో పాటు శ్రీ కనకదుర్గ అమ్మవారి పంచమ పుష్కర పూర్వక మహా కుంభాభిషేక మహోత్సవం, మరియు కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, ప్రారంభోత్సవ ఏర్పాట్ల గురించి మార్కెట్లోని ప్రముఖులతో, భక్తులతో మాజీ ధర్మకర్తలతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చివరి రోజు 10వ తారీఖు నాడు అన్న ప్రసాదం కోసం ప్రతిష్టా మహోత్సవాన్ని తిలకించడం కోసం దర్శనం కోసం సుమారుగా 25 వేల మంది పైగా భక్తులు వస్తారని, వచ్చిన భక్తులకి మంచినీళ్లకు కానీ, వైద్య



పరంగా, దర్శనపరంగా అన్నప్రసాదాలకి, ఏ లోటు లేకుండా ఏర్పాటు చేయటంలో సహకరించాలని ఆలయ ఈవో రజనీకుమారి కోరారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు వంశీ, ఆలయ మాజీ ధర్మకర్త వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, మిట్టపల్లి నరసింహారావు, ఆరంజ్ మెడికల్ శ్రీనివాస్, మనోజ్ కుమార్, స్వీట్ మ్యాజిక్ దుర్గ, నాగేశ్వరరావు, కొత్తగుండ్ల, కుటుంబరావు, కొప్పరపు నగేష్, కృష్ణ ఫ్యాన్సీ, కిరణ్ ఫ్యాన్సీ, సంపత్ మంత్రి, దోమల ప్రవీణ్, రాయపూడి ప్రదీప్, పూనామ్ కంటాల భారతి, ఆలయ సిబ్బంది కాశి శివ నరసమ్మ పాల్గొన్నారు




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఆంక్షలు లేకుండ రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలి

కారేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షలు రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా మాఫీ చేయాలని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ దిశా కమిటీ సభ్యుడు లాకావత లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. హామీలలో భాగంగా ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సగం మందికి రైతులకు రుణమాఫీ చేసి మిగతా రైతులకు మోసం చేస్తున్నారని ఆరోపించారు, రైతు రుణమాఫీ కేవలం 25 శాతం మాత్రమే ఇచ్చినారని మిగిలిన 75 మంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని లేనివాడల ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు, మహిళలకు రెండు వేల 500 రూపాయలు, భూమిలేని రైతులకు సంవత్సరానికి 12000 ,ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం గా 12 వేల రూపాయలు అందించాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి చదువు నిమిత్తం విద్యార్థినిలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా ఇచ్చినటువంటి స్కూటర్ హామీని నిలబెట్టుకోవాలని, కోరారు నిరుద్యోగ యువతకు నెలకు 3,500 హామీని నిలబెట్టుకోవాలని , రైతు కుటుంబానికి ఇస్తామన్న రెండు లక్షల రూపాయలు సంవత్సరం దాటిన కానీ ఇంతవరకు రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెంది కొన్ని చోట్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి నగదు అందజేత

కారేపల్లి జనవరి 26 ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి జయంత్ ఇటీవల జరిగిన రాష్ట్ర కళాశాలల పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి ఛాంపియన్గా నిలవడంతో కారేపల్లి కి చెందిన ప్రముఖ వైద్యులు సామినేని రాఘవులు 5000 రూపాయల నగదు అందజేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన కళాశాల క్రీడల్లో కళాశాల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కు సంబంధించి విద్యార్థులకుసురేష్ మంజుల దంపతులు డొనేట్ చేశారు కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో దాతలను ఘనంగా సన్మానించారు

## అర్హులందరికీ పథకాలు మంజూరి పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కారేపల్లి జనవరి 28 ప్రభాతవార్త

సింగరేణి మండలం కొత్త తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి అర్హులందరికీ నాలుగు పథకాలు మంజూరు చేయడం పట్ల వైరా శాసనసభ్యులు మాలోత్ రామచంద్రనాయక్ కు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధారావత్ వినోద్ కృతజ్ఞతలు తెలిపారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వచ్చేలా ఎమ్మెల్యే అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈనెల 26వ తేదీన కొత్త తండా గ్రామంలో జరిగిన గ్రామసభయందు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం పథకాలు మంజూరు చేసినట్టు తెలిపారు. రైతు భరోసా కింద గ్రామంలో 91 మంది రైతులకు 12 లక్షలకు పైగా రైతు భరోసా రైకం సోమవారం రైతుల ఖాతాల్లో జమైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మొదటి దఫాగా 30 మందికి 6000 రూపాయల చొప్పున జమైనట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిగా అమలు చేసి తీరుతుంది అన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని గుర్తు చేశారు. నాలుగు పథకాలకు సంబంధించి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపచేసేలా అధికారులు నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు.

# రాష్ట్రంలో ఉన్న॥ నర్సరీల పై విచారణకు ఆదేశం

**రేగళ్లపాడు కల్తీ మొక్కలు ప్రూనింగు సరికాదు**

**పామాయిల్ మొక్కలు కల్లోల బాధ్యులను**

**వదిలేది లేదు "ప్రభాతవార్తతో" ఆయిల్ ఫెడ్**

**ఎండి యాస్మిన్ భాష**

సత్తుపల్లి జనవరి 27ప్రభాతవా ర్త

రాష్ట్రంలో ఉన్న 11 పామాయిల్ నర్సరీలను విచారణ చేయవలసిందిగా అధికారులను నియమించి అ యా నర్సరీలలో మొక్కలు నివేదికలను ఈ నెల ఆఖరి కల్లా అందించాలని ఆదేశించడం జరిగిందని ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో కల్తీ పామాయిల్ మొక్కల కల్లోలం విషయం ఎండి దృష్టికి తీసుకెళ్లగా పై విధంగా అన్నారు. రాష్ట్రంలో ఉన్న 11 పామాయిల్ నర్సరీ లలో ఉన్న మొక్కలను సమగ్రంగా విచారణ జరిపించాలని ఒక్కో నర్సరీకి ఒక అధికా రిని చొప్పున నియమించడం జరిగింది అని వీరు ప్రతి నర్సరీలో ప్రతి మొక్కను ఫిజికల్ గా పరిశీలించి మొక్కల స్థితిగతులను సమగ్రంగా రిపోర్ట్ ఈ నెలాఖరు కల్లా ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని ఎండి చెప్పారు. తాను స్వయంగా



గద్వాల నారాయణపేట లోని నర్సరీలు పరిశీలించడం జరిగిందని మిగతా నర్సరీలను కూడా ఫిజికల్ గా ప్రతి మొక్కను పరిశీలించడానికి అధికారులను నియమించడం జరిగిందని ఆమె చెప్పారు. కల్తీ మొక్కలు ప్రూనింగ్ సరికాదు : రేగళ్లపాడు నర్సరీలో కల్తీ మొక్కలుగా గుర్తించిన మూడు లక్షల 70 వేల మొక్కలు అబ్జర్వేషన్లో పెట్టామని అట్టి వాటిని ప్రూని లింగు చేయడం సరికాదని ఎండి యాస్మిన్ భాష చెప్పారు. ఈ నర్సరీలో మిగతా కన్సైన్మెంట్లు మాత్రమే ప్రూ నింగ్ చేయాలి తప్ప గుర్తించిన కోస్టారికా, తంబా, కన్సైన్మెంట్లు అబ్జర్వ్ లోపెట్టడం జరిగిందని చెప్పారు. ఎత్తుగా పెరిగిన చెట్లను సహజంగా ప్రూవింగ్ చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ మొక్కల విషయంలో పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం ఈ మొక్కల కి ఇన్ని అనర్థాలకు కారణం అయ్యాయని వీటి విషయంలో రైతులు ఆందోళన చెందకుండా ఉండేందుకు ఒకసారి కోస్టారికా కంపెనీ వారిని రప్పించి ఈ నర్సని చూపించడం జరిగిందని మరలా ఒకసారి ఆ కంపెనీ వారిని పిలిపిస్తామని ఎండి యాస్మిన్ భాష చెప్పారు. బాధ్యులను వదిలిపెట్టం : రాష్ట్రవ్యాప్తంగా పామాయిల్ పంట సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తున్నారని అలాంటి ఈ సమయంలో ఈ మొక్కల విషయంలో రైతులకు లేనిపోని అనుమానాలు కలిగించే విధంగా చేస్తున్నటువంటి వారిపై ఎటువంటి వారైనా వదిలిపెట్టేది లేదని ఎండి యాస్మిన్ భాష చెప్పారు. రేగళ్ల పాడు నర్సరీలో కల్తీ మొక్కల విషయంలో సమగ్ర విచారణ జరు పు తున్నామని విచారణలో తేలితే బాధ్యులపై ఎలాంటి వారైనా సరే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు. రైతులకు అధికారులు గానీ పాత్రికేయులు గాని మంచి సలహాలు సూచనలు ఇచ్చి రైతులను ప్రోత్సహించాలి తప్ప వారిని తప్పుదారి పట్టించే విధంగా చేయకూడదని ఎండి యాస్మిన్ భాష సూచించారు.

## వరల్డ్ కప్ లో సెంచరీ చేసిన త్రిష కు అభినందనలు

సత్తుపల్లి జనవరి 28 ప్రభాతవార్త

మలేషియా దేశం లో జనవరి 18 టు ఫిబ్రవరి 2 వరకు జరుగుతున్న అండర్ 19 ఉమెన్స్ వరల్డ్ కప్ లో సూపర్ 6 మ్యాచ్ లో స్కాట్లాండ్ పై భారత్ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ 59 బంతుల్లో 110 రన్స్ నాట్ అవుట్ , చేసిన కొత్తగూడెం జిల్లా భద్రాచలం కు చెందిన రామి రెడ్డి మాధవి దంపతుల కుమార్తె గొంగడి త్రిష కు సత్తుపల్లిలో అభినందనలు వెల్లువెత్తాయి. నవభారత్ డిగ్రీ కళాశాల యాజమాన్యం, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు మంగళవారం అభినందనలు తెలియచేశారు. గొంగడి త్రిష తల్లి మాధవి (తాళ్ళమడ, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా )(1999 2002 సంవత్సరముల మధ్య నవభారత్ డిగ్రీ కళాశాలలో బీకాం ( కంప్యూటర్స్ ) పూర్తి చేసింది. అండర్ 19 వరల్డ్ కప్ లో సెంచరీ చేసిన ప్రపంచంలో తొలి మహిళ గొంగడి త్రిష.త్రిష ని ఆదర్శం గా తీస్కొని వివిధ రంగాలలో తమ నైపుణ్యాలను అభివృద్ధి



చేసుకోవాలని నవభారత్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ లి లీ రెడ్డి, చైర్మన్ బి. నరసింహారెడ్డి, కరెస్పాండంట్ బి జు లింగారెడ్డి కోరారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతకు నాలెడ్జ్ ఎక్స్ పో...

**ఉన్నత చదువులు చదివి**

**పేరు తెచ్చుకోవాలి డాక్టర్ మట్ట**

సత్తుపల్లి జనవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్. గోపి ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులకు నాలెడ్జ ఎక్స్ పో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన,క్విజ్, నృత్య తదితర పోటీలను నిర్వహించగా. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దయానంద మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ దయానంద్ సూచించారు. తాము విద్య , వైద్య రంగాలకు పెద్దపీట



వేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ గెలిచిన అనంతరం పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు మౌళిక వసతుల కల్పనలో భాగంగా రూ. కోట్లలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సంవత్సరంలోనే బండి శోభనాచలం జూనియర్ కళాశాలలో నూతన భవనాలను ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నందుకు మనమంతా గర్వపడాలన్నారు. పోటీ పరీక్షలలో నెగ్గలేని వారు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తుంటే, పోటీ పరీక్షలలో నెగ్గిన వారు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్నారని కొనియాడారు. తల్లిదండ్రుల కోసం చదువుకోవద్దని, మీకోసం చదువుకోవాలని విద్యార్థులకు డాక్టర్ దయానంద్ సూచించారు. విద్యార్థులకు ప్రథమ శత్రువు మొబైల్ అని, మొబైల్ కి దూరంగా ఉండాలని తెలిపారు. జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రతి సంవత్సరం రూ. లక్ష నిధిని, 5 సంవత్సరాల పాటు అందజేస్తానని మాటిచ్చారు. తల్లిదండ్రులను, గురువులను, చదువుకున్న కళాశాలను ప్రేమించాలన్నారు. మంచిగా చదువుకొని,డాక్టర్, లాయర్, పోలీస్, టీచర్ లాంటి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటంతో పాటు రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలని డాక్టర్ దయానంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, మట్టా చెన్నారావు, పార్థసారథి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, అశ్వారావుపేట ముస్లిం మైనారిటీ కళాశాల,అంకంపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి కళాశాలల అద్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళా సమైక్య జనరల్ బాడీసమావేశం

వేంసూర్,జనవరి 28 ప్రభాతవార్త.

తెలంగాణ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా జనరల్ బాడీ సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో జరుగుతుందని,దీన్ని జయప్రదం చేయాలని మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ షేక్.రంజాన్ బి కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహిళా హక్కుల కోసం పోరాడుతున్న మహిళా సంఘం సమావేశంలో మహాసభల గురించి చర్చించినట్లు తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఆలయ నిర్మాణానికి రూ 58,116 విరాళం



సత్తుపల్లి జనవరి 28 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీ ఏడవ వీధిలో నూతనంగానిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి సత్తుపల్లి కి చెందిన ఆకర్షణ జ్యువెలరీస్ వారు శ్రీ కనిగొళ్ళ గోపాలకృష్ణ భార్య లక్ష్మీతాయారు కుమారులు వినయ్ కుమార్ శ్రీమతి వరలక్ష్మి కుటుంబసభ్యులు మంగళవారం వచ్చి నిర్మాణం చూసి దేవాలయంలో ధర్మకర్తలుగా 58116 రూ.లు విరాళంగా సమర్పించారు. మరియు ప్రతిష్ట రోజున అన్నదానానికి ఐదు డబ్బాల రెఫండాయిల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వారిని వారి కుటుంబాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ అలాగే రేజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి భార్య సౌజన్య తండ్రి స్వర్గీయ మదన్ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం శ్రీమతి అరుణ కుటుంబ సభ్యులు. దేవాలయ నిర్మాణ ప్రతిష్టా కార్యక్రమానికి శక్తి మేర విరాళం అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు వాగ్దానం చేశారు .. దేవాలయ నిర్మాణ బాధ్యులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ ఆలయ ప్రతిష్ట కమిటీ చైర్మన్ శ్రీ వందనపు సత్యనారాయణ దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించడం జరిగింది.

## చిత్తలూరి దంపతులకు మోహన్ రెడ్డి నివాళి



సత్తుపల్లి జనవరి 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకుడు , పి.ఆర్. టి. యు అధికార మాసపత్రిక ఉపసంపాదకుడు, చిత్తలూరి ప్రసాద్ మాతృమూర్తులు చిత్తలూరి వీరమ్మ, రాజా దంపతులు ఇటీవల మరణించిన సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు, పి ఆర్ టి యు లెజెండ్ బట్టపురపు మోహన్ రెడ్డి నివాళులర్పించారు . బుధవారం సత్తుపల్లి లోని ప్రసాద్ స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన చేతుల మీదుగా ప్రారంభించిన చిత్తలూరి తంబి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి చిత్తలూరి దంపతులు, వారి కుమారుడు చిత్తలూరి ప్రసాద్ సహకారంతో సమాజానికి అందించిన సేవలు మరవలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. ఆర్. టి .యు రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజుద్దీన్ , మైలమాల అబ్రహం,సృజన స్వచ్ఛంద సంస్థ బాధ్యులు రామకృష్ణ, మధుసూదన్ రాజు, తదితరులు పాల్గొన్నారు. జ్ఞాన పుష్పంని సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ పెనుబల్లి మండలం లంకపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దారా జ్ఞాన పుష్పం అబ్రహం ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు బి మోహన్ రెడ్డి చిత్తలూరి రాజా వీర టవర్స్ నందు మంగళవారం సన్మానించారు. పిఆర్టియు సంఘానికి దారా జ్ఞాన పుష్పం అబ్రహం దంపతులు అందించిన సేవ లో ఎంతో విలువైనవి అని ఆయన అన్నారు.

# మత్స్యరైతుల ఆర్థికాభివృద్ధే 'బయోఫ్లాక్' లక్ష్యం

**చేపల పెంపకం పరిశ్రమలా జరగాలి..**
**'బయోఫ్లాక్ విధానంలో చేపలసాగు' నైపుణ్యాభివృద్ధి శిక్షణలో నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్‌భాస్కర్**
**మత్స్యరిశోధన స్థానం పాలేరులో ప్రారంభమైన తరగతులు**
**మూడు రోజులు కొనసాగనున్నట్లు తెలిపిన సైంటిస్ట్ శ్యాంప్రసాద్**





*కూసుమంచి, జనవరి 28 (ప్రభాతవార్త) :* మత్స్యరైతుల ఆర్థికాభివృద్దే లక్ష్యం అని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ ఉదయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం మత్స్యపరిశోధనా స్థానం పాలేరులో హైదరాబాద్





పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్యవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాబార్డ్, వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ భారతప్రభుత్వం, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో పాలేరులో జరుగుతున్న బయోఫ్లాక్ విధానంలో చేపలసాగు శిక్షణ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఆయన బయోఫ్లాక్ విధానంద్వారా చేపల పెంపకం కరదీపికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ మత్స్యరైతులు ఆక్వాకల్చర్ రంగంలో రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. బ్యాంకులు కల్పిస్తున్న సహకారం అవకాశాలను ఉపయోగించుకుని ఆక్వారంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సీహెచ్ హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ నీటి వనరులలలో దేశంలో మూడోస్థానంలో, చేపల ఉత్పత్తిలో దేశంలో ఆరవస్థానంలో నిలిచిందన్నారు. ఈ స్థాయినుంచి మొదటి స్థానానికి తీసుకెళ్లేందుకు ఆక్వారంగంలో ఉన్న ప్రతిఒక్కరు శ్రమించాలని కోరారు. అంతేకాకుండా చేపల విత్తనానికి సంబంధించి పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌పై ఆధారపడాల్సి వస్తుందని అలా కాకుండా విత్తనాభివృద్ధి తెలంగాణలోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యపరిశ్రమలో పురుషులే కాకుండా మహిళల భాగస్వామ్యం పెంచాల్సిన అవసరం ఉందని కోరారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ హైదరాబాద్ డాక్టర్ ఎం కిషన్‌కుమార్ మాట్లాడుతూ ఎంతో శ్రమతో మత్స్యశాస్త్రవేత్తలు నిర్వహిస్తున్న బయోఫ్లాక్ విధానం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మత్స్యపరిశోధన స్థానం పాలేరు అధిపతి, యువ సైంటిస్ట్ డాక్టర్ ఎం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం నుంచి ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు ఫ్లాక్ తయారీ, లాభనష్టాలు, ఉపయోగాలు, ఫీడింగ్, నీటి నాణ్యత, వ్యాధులగురించి సంక్షిప్తంగా వివరిస్తారని, క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ విధానాన్ని చూపిస్తారని తెలిపారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం, వనపర్తి, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలనఉంచి 25మంది మత్స్యరైతులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జీ శివప్రసాద్, రిటైర్డ్ అధికారి జీ విద్యాసాగర్‌రెడ్డి, కే వెంకటేశ్వర్లు ఎస్‌బీఐ, రీజినల్ మేనేజర్ వి సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బీ రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బందికి వృత్తి నైపుణ్యం అవసరం

**- ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సేన్**



*కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:* యస్ పి.సి. విభాగములో వృత్తి నైపుణ్యం మెరుగు పరచేందుకు శిక్షణ అవసరమని గుర్తించిన యాజమాన్యం 2006వ సంవత్సరం నుండి కొత్తగూడెం కేంద్రంగా వృత్తి శిక్షణనివ్వడం జరుగుతుందని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్ ఆధ్వర్యంలో వివిధ ఏరియాల 26 మంది సెక్యూరిటీ సిబ్బందికి మంగళవారం నుండి నాలుగు రోజులపాటు జరుగు 48వ బ్యాచ్ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవం ఆయన పాల్గొని మాట్లాడారు. యస్ పి.సి. విభాగములో శిక్షణ ద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. ప్రతి యూనిఫాం సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్‌లో శిక్షణనివ్వడం జరుగుతుందని, నాలుగు రోజుల శిక్షణా కాలంలో కోర్స్‌లో ట్రాఫిక్ కంట్రోల్ ఆవశ్యకత, ట్రాఫిక్ పాయింట్‌మన్ విధులు, ట్రాఫిక్ రూల్స్, మరియు రెగ్యులేషన్స్, హ్యాండ్ సిగ్నల్స్, మాండేటరీ, కాషనరీ, ఇన్‌ఫర్ మేటరీ సిగ్నల్స్ పై పూర్తి అవగాహన, ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం తదితర అంశాల గురించి అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ కంటోల్ డ్యూటీ జీవితానికే కాక, మనందరి నిజ జీవితానికి కూడా ఉపయోగకరమైనదని, ట్రాఫిక్ రెగ్యులేటరీ విధానము, హ్యాండ్ సిగ్నల్స్, మరియు రోడ్డు భద్రతా నియమాల గురించి పూర్తి అవగాహన అందరికి ఉన్నపుడు రోడ్డు ప్రమాదాలను నివారించుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి , ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా, గద్దర్‌లపై బండి వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలి : పెద్దగోని మౌనిక

*చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త* స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ, తెలంగాణ గాయకుడు గద్దర్ కు పద్మశ్రీ పురస్కార అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ బండి సంజయ్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నాడని, ప్రజా యుద్ధ నౌక గద్దర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో మెరుపులా క్రియాశీలకంగా కవులు, కళాకారులు, యువజనులను, కుల సంఘాలను, ఉద్యోగ సంఘాలను సంఘటితం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తిపై అభ్యంతరకమైన వ్యాఖ్యలు చేయడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనన్నారు. భే షరతుగా బండి క్షమాపణలు చెప్పి అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో యువత ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు.

## డ్రైవర్‌పై కేసు నమోదు

మద్యం మత్తులో లారీ నడిపి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ యాదయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి పంపించినట్లు తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# అక్రమాలకు పాల్పడుతున్న డిఇవో పై వెంటనే చర్యలు చేపట్టాలి



*నేలకొండపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:* గత కొంత కాలంగా విద్యాశాఖలో అనేక అక్రమాలకు పాల్పడుతూ ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్‌లో నిభందనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి పై వెంటనే తగిన చర్యలు చేపట్టాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలక్టర్, అడిషనల్ కలక్టర్, డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌లకు టిపిటిఎఫ్ జిల్లా కమిటి తరుపున ఫిర్యాదు చేసినట్లు ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు స్దానిక విలేకరులకు తెలిపారు. గత వారం రోజుల క్రితం జిల్లాకు 36మంది స్పాంజ్ ఉపాధ్యాయులు 45మంది పరస్పర బదిలీలలో జిల్లాకు వస్తే నేటి వరకు వారికి నియామకపు ఉత్తర్వులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని జిల్లాలలో ఇప్పటికే సంభందిత ఉపాధ్యాయులు విధులలో చేరారని, కాని నేటి వరకు ఖమ్మం జిల్లాలో జిల్లా కలక్టర్‌కు ఫైలు పంపకుండా జిల్లా విద్యాశాఖ అధికారి తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. వీరికి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉంది. కానీ జిల్లా విద్యాశాఖ అధికారి నేరుగా నిభందనలకు తూట్లు పొడుస్తూ ప్లేసులను కేటాయించి ఉత్తర్వులు ఇవ్వడానికి ఫైలు తయారు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రామారావు, సంఘం నాయకులు చీనా, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం కానుకల లెక్కలపై సమగ్ర విచారణ చేపట్టాలి



*కూసుమంచి, జనవరి 28 (ప్రభాతవార్త) :* కూసుమంచి గ్రామంలో కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయంలో జరుగుతున్న కార్యక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని బీజేపీ నాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతసంవత్సరం నవంబర్ నెలలో జరిగిన కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా భక్తులు ఆలయ హుండీలలో సమర్పించిన కానుకల లెక్కింపు, భక్తులనుండి నేరుగా డబ్బులు స్వీకరించడం, దేవాదాయ శాఖ నియమనిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా సంబంధిత శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై వెంటనే విచారణ చేపట్టి విచారణ వివరాలు బహిర్గత పరచాలని వినతిలో పేర్కొన్నట్లు తెలిపారు. అంతేకాకుండా హుండీ లెక్కింపు సీసీ పుటేజీలు, వీడియో రికార్డింగ్ బయట పెట్టాలని కోరినట్లు తెలిపారు. గతంలో స్క్రాప్ వినియోగంపై విచారణ కోరినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ కరుణ శ్రీ త్వరలోనే విచారణ చేపట్టి వివరాలు అందిస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థుల విద్యా, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## ఐటిడిఏ పీవో రాహుల్

పినపాక ప్రభాత వార్త, జనవరి 28.




వసతి గృహాల్లోని విద్యార్థుల విద్యాబోధన, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐటిడిఏ పిఒ రాహుల్ మినీ గురుకులం పాఠశాల ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఐటీడీఏ పీవో రాహుల్ ఐలాపురంలోని మినీ గురుకులంను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల తరగతి గదులలో వెళ్లి చిన్నారుల విద్యా బోధన నైపుణ్యాలను ఒక్కొక్కరిని స్వయంగా అడిగి అయన తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడి వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే మినీ గురుకులం ప్రిన్సిపాల్, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, అదేవిధంగా చదువులో వెనుక పడ్డ పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు సంక్రాంతి పండుగకు వెళ్లిన పిల్లలందరినీ తిరిగి పాఠశాలకు వచ్చేలా ప్రిన్సిపాల్ చొరవ చూపాలన్నారు. ఇటీవల రాష్ట్రంలోని కొన్ని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతుండటే కథనాలు వస్తున్నందున మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ, ప్రజా ప్రతినిధులు ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆహారం అందించే నేపథ్యంలో సిబ్బంది నాణ్యతగా ఉన్న సామాన్లు, తాజా కూరగాయలను మాత్రమే తీసుకోవాలని, పిల్లలకు వంట తయారుచేసిన తరువాత ఆహార పదార్థాలను ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ప్రిన్సిపల్, డిప్యూటీ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీలు ప్రతిరోజు ఇద్దరు చొప్పున భోజనాలు చేసిన తర్వాతనే విద్యార్థులకు పెట్టాలన్నారు. తప్పనిసరిగా పిల్లలకు వండిన ఆహార పదార్థాలను వార్డెన్, స్టాఫ్ నర్స్ తనిఖీ చేయాలని అన్నారు. ప్రతిరోజు వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఆహారం సరఫరా చేసే సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులెవరైనా అస్వస్థతకు గురైనట్లయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని, ఒకవేళ వారి ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉంటే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. వైద్య సేవలు అందించే ఏఎన్ఎంలు 24 గంటలు తప్పనిసరిగా సంబంధిత ఇన్స్టిట్యూషన్లలో అందుబాటులో ఉండాలని, సాయంత్రం ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా ముగ్గురు ఫ్యాకల్టీలు ఉంటూ విద్యార్థులను చదివించాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందున ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రిన్సిపాల్, వార్డెన్ లపై ఉందని, పిల్లలు ఎవరు బయటి తినుబండారాలు తీసుకురాకుండా చూడాలని, తల్లిదండ్రులు పిల్లలకు తీసుకు వచ్చే ఆహార పదార్థాలు తప్పనిసరిగా ప్రత్యేక రికార్డులో నమోదు చేయాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్లో జిసిసి సరఫరా చేసే ఆహార పదార్థాలను ప్రిన్సిపాల్ ఫుడ్ కమిటీ పిల్లలు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. 15 రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలకు ఎప్పటికప్పుడు వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, నిలువ ఆహారాన్ని పిల్లలకు అందించకూడదన్నారు. గిరిజన పిల్లల భవిష్యత్తు కోసమే విధులు నిర్వహిస్తున్నామని, ప్రిన్సిపాల్ వార్డెన్ స్థానికంగా ఉండాలని, పిల్లలకు సక్రమంగా విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం ప్రత్యేక అధికారి స్టోర్ రూమ్ వంటగది పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ప్రత్యేక అధికారి డేవిడ్ రాజ్, మినీ గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల, ఫ్యాకల్టీలు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్‌కప్ యూ-19లో సత్తా చాటిన త్రిష

## -మిన్నంటిన భద్రాద్రి వాసుల హర్షాతిరేకాలు
## -అభినందనలు వెలువరుస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



వరల్డ్ కప్ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్‌లో భద్రాచలం పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారిణి గొంగడి త్రిష సత్తా చాటింది. మెరుపు వేగంతో సెంచరీ చేసి వరల్డ్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ తరుణంలో భద్రాద్రి వాసులు హర్షాతిరేకాలు మిన్నంటాయి. ఈ తరుణంలో మంగళవారం సాయంత్రంనెహ్రూ కప్ క్రికెట్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ జరిపి త్రిష కు తమ సంఘీభావాన్ని తెలిపారు. స్థానిక క్రికెట్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, యూబీ సెంటర్, రామాలయం రోడ్డు మీదుగా సాగింది. జయహో త్రిష అంటూ... క్రికెట్ అభిమానులు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష ప్రపంచ స్థాయిలో తన ప్రతిభ చాటటం భద్రాచలానికే గర్వకారణం అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, సీనియర్ క్రికెటర్ బుడగం శ్రీనివాస్, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపకులు ముర్ల రమేష్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వర్‌రావు, నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్. కే. సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు), సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరెళ్ల నరేష్, దొడ్డిపట్ల కోటేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, బలుసు సతీష్, ఉడతా రమేష్, క్రికెటర్స్ ఆనంద్ పాల్, ప్రవీణ్, ప్రసాద్, గూటాల శ్రీనివాస్, మదర్ తెరెసా బ్లడ్ డోనర్స్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# శోభయమానంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో. మంగళవారం స్వామి వారి నిత్య కళ్యాణం శోభయమానం గా జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామీవారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవకాలం, నిత్య బలిహరణ తదితర పూజాది కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపం లో కొలువుతీరిన లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులకి లకు నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పదుల సంఖ్య లో దంపతులు పాల్గొని స్వామివారి నిత్య కళ్యాణం జరిపించుకున్నారుతదుపరి మూల విరాట్ లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం చేయించుకున్న భక్తులకు వైదిక పెద్దలు శేష వస్త్రాలను కళ్యాణం లడ్డూలను ప్రసాదాలను అందజేశారు

# మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీ

## ఎన్నిక చైర్మన్ గా బండారు నరసింహారావు

మధిర జనవరి 28 ప్రభాతవార్త





మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ను మంగళవారం వ్యవసాయ శాఖ ప్రకటించింది. చైర్మన్గా ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ఆ మండల ఉపాధ్యక్షులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు బండారు నరసింహారావును ఎంపిక చేశారు. ఉపాధ్యక్షుడిగా మధిర మండలం వంగవీటి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ ఎంపీటీసీ ఐలూరి సత్యనారాయణ రెడ్డిని ఎంపిక చేశారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎంపికలో పార్టీలో క్రియాశీలక భూమిక పోషిస్తూ పార్టీని నమ్ముకుని కొనసాగుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఇప్పటివరకు కొనసాగుతున్న ప్రచారాలకు డిప్యూటీ సీఎం స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క తెర దించారు...కమిటీ కమిటీ డైరెక్టర్లు వీరే: 1 అద్దంకి రవికుమార్ 2 వేల్పుల చెంచయ్య 3 బాణావత్ వెంకటరమణ 4 షేక్ షన్ను 5 తూములూరి నాగేశ్వరరావు (రాజా) 6 వంగాల రామారావు 7 వట్టి కొండ రామకృష్ణ 8 బొంత నారాయణ గౌడ్ 9 అనుములు వెంకటేష్ 10 గుడేటి బాబూరావు 11 యన్నం పిచ్చిరెడ్డి 12 వేమిరెడ్డి అనురాధ బండారు నరసింహారావు బయోడేటాపేరు: బండారు నరసింహారావు తల్లిదండ్రులు: వెంకటేశ్వర్లు మహాలక్ష్మి భార్య: లక్ష్మీ మణి పిల్లలు: గాయత్రి, జితేం ద్రజన్మస్థలం: గుంటుపల్లి గోపవరం ప్రస్తుత నివాసం: రాజుల దేవరపాడు విద్యాభ్యాసం: డిగ్రీ (డిస్ కంటిన్యూ) వృత్తి: వ్యవసాయం, అనుబంధ వ్యాపారం రాజకీయ గురువు: ఐలూరి వెంకటేశ్వర రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ప్రధాన అనుచరుడు. రాజకీయ ప్రస్థానం: 2006 లో కాంగ్రెస్ లో చేరి రాజుల దేవరపాడు గ్రామ సర్పంచ్ గా సుదీర్ఘకాలం పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా, ఎన్నికల పర్యవేక్షకుడిగా గురుతర బాధ్యతలు నిర్వహించారు.

# లాభదాయక ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

రఘునాథపాలెం జనవరి 28 ప్రభాత వార్త

ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో అలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా,



విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చెరువుల కబ్జా, ఆక్రమణలపై విచారణ చేసి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు. పామ్ ఆయిల్ పంట కోత యంత్రాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, మాజీ సర్పంచ్ తమ్మిని, నాగేశ్వరరావు మెంటెం రామారావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు నాలుగు రోడ్ల లైన్లు ఏర్పాటుకు కృషి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకి అందిస్తాం.**

**ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం**

*బూర్గంపహాడ్,సారపాక ,జనవరి 28, ప్రభాత వార్త:*



మండల పరిధిలోని సారపాక పట్టణం నుండి ఏటూరు నాగారం వరకు ఉన్న రహదారి నిత్యం ప్రమాదాలు భారీగా పడుతుందని ప్రమాదాలు నివారణకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటుకు ప్రభుత్వ మంత్రులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. మంగళవారం సారపాక పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలని అందుకు పూర్తి సహకారం ఇస్తామన్నారు. సాదా బైనామ, అటవీ భూములపై కూడా త్వరలో పట్టాలు అందించాలని సంబంధిత శాఖ మంత్రి ని కలిసి వినతి పత్రం అందిస్తామన్నారు. భద్రాచలం లో ఐదు గ్రామపంచాయతీలు కలిపేందుకు పలుమార్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడటం జరిగిందని తిరిగి మళ్లీ ప్రభుత్వం తో చర్చలు జరుపుతామన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి విడుదలయ్యే నీళ్లు బుర్గంపాడు మండలానికి సాగు తాగుకు అందించేందుకు కృషి చేస్తామని అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి వలస గిరిజనులకు కులం సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఐటిసి ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో తన మద్దతు ఐఎన్టీయూసీ యూనియన్ అనుకుంటుందన్నారు. పోలవరం ముంపు వలన అటు భద్రాచలం , బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు లోని ప్రాంతాలు ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. గోదారి ముంపు పై శాశ్వత పరిష్కారం చూపించేందుకు తన గొంతును వినిపిస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పలు సమస్యలను తన మిత్ర బృందంతో నివేదిక తయారు చేయించి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సిద్ధులు , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మారం వెంకటేష్ రెడ్డి,టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మూల నాగిరెడ్డి, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 28.*



మండల పరిధిలో ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న చవిటిగూడెం నివాసి తిరుమలశెట్టి ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ప్రసాద్ ది నిరుపేద కుటుంబం కావడంతో మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు. అడ్వకేట్ గురు కృష్ణ, టి యల్ నరసయ్య,విశ్రాంతి ఉద్యోగులు ముత్తబోయిన వెంకటేశ్వరరావు, జిఎస్ రావు,సాయిని శివప్రసాద్ పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌లకు సూపరింటెండెంట్‌లుగా పధోన్నతి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాయలయ ఇద్దరు సీనియర్ అసిస్టెంట్‌లకు సూపరింటెండెంట్‌లుగా పధోన్నతి కల్పిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారి చేశారు. సూపరింటెండెంట్ పదోన్నతి పొందిన వారిలో యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల సీనియర్ అసిస్టెంట్ బి.సి.ఎం.రాజు, యూనివర్సిటీ న్యాయ కళాశాల సీనియర్ అసిస్టెంట్ ఆర్. స్వరూపరాణి ఉన్నారు. వీరిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# యుజిసి ముసాయిదా తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంతబోధనా ఆచార్యుల సర్వసభ్య సమావేశం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో మంగళవారం ఆచార్య ఎ.సదానందం అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమంలోని ఎజెండాలో భాగంగా యు.జి.సి.ముసాయిదాపై చర్చించారు. వైస్‌ఛాన్సలర్‌ల నియామకంపై నూతన యు.జి.సి. నిబంధనలను వ్యతిరేకిస్తున్నట్టు, ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకం అని, రాష్ట్ర ప్రభుత్వాలు కుడా మెరిట్, పరిశోధనల భూమికగా ఎంపిక చేయాలనీ వక్తలు తెలియ చేశారు. అదేవిధంగా నూతన నియామకాలలో ఉన్న నిబంధనల స్థానంలో పాత నిబంధనలు కొనసాగలని, నెట్, జాతీయస్థాయి పరీక్షలను, పీహెచ్‌డీలను ఉన్న అభ్యర్థులను మాత్రమే అర్హత ఇవ్వాలని ఆచార్య వి.రవీందర్ కోరారు, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఉద్యోగ విరమణ వయస్సు పెంపు పైనే కాకుండా నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. కేంద్రం, రాష్ట్రం ప్రకటించిన విధంగా బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు జరగాలని కోరారు. తదుపరి రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఆచార్య ఎ.సదానందం, కార్యదర్శిగా ఆచార్య వి.రవీందర్, కోశాధికారిగా ఆచార్య జి.వీరన్న, వైస్ ప్రెసిడెంట్‌గా ఆచార్య ఎం.ఎర్రగట్టు స్వామి, జాయింట్ సెక్రటరీగా ఆచార్య సమ్మయ్య, కార్యవర్గసభ్యులుగా ఆచార్య కే.సుధాకర్‌ను తిరిగి కొనసాగించాలని సర్వసభ్య సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆచార్య వి. రవీందర్ తన నివేదిక సమర్పించారు, గత సంవత్సరాల అకౌంట్స్ ను కుడా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎన్. లింగమూర్తి, ఆచార్య ఇక్బాల్ అలీ, ఆచార్య ఎం.కిష్టయ్య, ఆచార్య కే.పాపిరెడ్డి, ఆచార్య ఎ.సీతారంనాయక్, ఆచార్య ఎస్.జగన్నాథస్వామి, ఆచార్య కే. పురుషోత్తంతో పాటు పలువురు విశ్రాంత ఆచార్యులు హాజరయ్యారు.

## పీహెచ్‌డీ స్కాలర్స్ సమస్యలపై బీఆర్ఎస్‌వీ శాఖ వీసీకి నివేదన

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయంలో పలు విభాగాల్లో పరిశోధన చేస్తున్న విద్యార్థుల పలు ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని క్యాంపస్ బిఆర్ఎస్వీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంచార్జ్ జెట్టి రాజేందర్ అధ్యక్షతన ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ని కలిసి పలుఅంశాలతో కూడిన విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా విజ్ఞాపనపత్రంలోని వివరాలను తెలుపుతూ ప్రతి సంవత్సరం అడ్మిషన్ రెన్యువల్ ఫీజుకు విధించిన 20అపరాధ రుసుమును మొత్తానికి తగ్గించాలని, పరిశోధన టైటిల్ రుసుము గతంలో 200 రూపాయలు ఉండగా అమాంతంగా 2వేలకు పెంచగా అట్టి ఫీజును యథాతథ స్థితికి తగ్గించాలని, పి.హెచ్డి సబ్మిషన్ కోసం పెంచిన ఫీజు రూ.12,500 నుంచి రూ.5వేలకు తగ్గించాలని, పి.హెచ్డి కాలపరిమితి అనుమతి ఫీజు రూ.3వేలకు పెంచగా దానిని రూ.500లకు తగ్గించాలని లేఖలో విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.లేఖ ద్వారా నివేదించిన ప్రతి అంశాన్ని తక్షణమే పరిష్కరించాలని విద్యార్థి నాయకులు ఉపకులపతిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ మాజీ చైర్మన్, రాష్ట్ర నాయకులు కత్తెరపల్లి దామోదర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, అర్బన్ జిల్లా కో ఆర్డినేటర్ డా. అరూరి రంజిత్, విద్యార్థి విభాగం నాయకులు స్కాలర్స్ కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు..

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త*



మండలంలోని బాపునగర్ గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన లకావత్ బాలు అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆయన ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. గామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ రాజేందర్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, మేగ్యా, బాపునగర్ బసన్న, వెంకన్న, లింగం వీరన్న, భద్రు, హన్మ రాజేందర్, లింగం బాలు, దస్రు, రాజు, రాజమోహన్, వెంకటేష్, రాజ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సాధికారతే దేశాభివృద్ధికి పునాధి

**జెండర్ స్పెషలిస్టు రమాదేవి**

*నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త*




బాలికల సాధికారతే దేశాభివృద్ధికి పునాదని జెండర్ స్పెషలిస్టు రమాదేవి అన్నారు. మంగళవారం జడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో బీటీ బచావో, బేటి పడావో పథకం అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పిఆర్‌పి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి విచ్చేసిన జెండర్ స్పెషాలిస్టు రమాదేవి మాట్లాడుతూ బేటీ బచావో బేటి పడావో పథకం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆడపిల్లలు పట్టుదలతో చదువుకుంటే బాలికల చదువు ద్వారా సమాన అవకాశాలు పొందవచ్చుని చదువు ద్వారానే బాలికా సాధికారిక సాధ్యమవుతుందని వివరించారు. మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా దుష్ప్రభావాలకు లోను కావద్దని లౌకి పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకొని ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్, కే.చంద్రకళ, ఏ.నాగరాణి, ఎండి.రాయబోస్, వీ.రవికుమార్, బీ.రవీందర్, బి.రమేష్, ఎం.రాజేష్, సిహెచ్ సంతోష్, డి.రమేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తూలు అందించిన డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్

*నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త*



కరీంనగర్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా టోర్నమెంట్ లో పాల్గొంటున్న వరంగల్ జిల్లా ఫుట్‌బాల్ పోలీస్ టీమ్‌కు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఎలెక్ట్ గవర్నర్, ప్రొఫేసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఆర్ యూనివర్సిటీ డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ క్రీడా జెర్సీలు అందజేసి టోర్నమెంట్‌లో పాల్గొంటున్న పోలీస్ క్రీడాకారులను అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానం గెలుపొందాలని అలాగే జాతీయ స్థాయిలో కూడా పాల్గొని మంచి ప్రదర్శన కనబరిచి టోర్నమెంట్‌లో విజేతులగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏవీపీ తడక కుమారస్వామిౌడ్, ఎంజీఎఫ్ అధ్యక్షులు బాల్నె శరత్‌బాబు, ప్రధాన కార్యదర్శి బూర రాంచందర్, సహాయ కార్యదర్శి శోభ, ఎంజీఎఫ్ క్లబ్ తరుపున క్రీడా దుస్తులు అందజేశారు.